


www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

## నేడు మహాశివరాత్రి

అఖండ చైతన్యమే
శివం
మాఘ కృష్ణ
చతుర్దశ్యా
మాదిదేవో
మహానిశి
శివలింగ
తయోద్భూతః కోటి
సూర్య సమప్రభః



శుక్రవారం 8 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 352 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# ఉత్తర తెలంగాణకు రాజమార్గం




## ఎలివేటెడ్ కారిడార్‌కు సీఎం రేవంత్ భూమి పూజ

**హైదరాబాద్, మార్చి 7 (అక్షరం న్యూస్)**

కేంద్రంలో ఎవరున్నా తెలంగాణ అభివృద్ధి కోసం సహకరించాలని అడుగుతూనే ఉంటామని, సహకరించకపోతే ప్రజలిచ్చిన శక్తితో కొట్లాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ వైఖరి అభివృద్ధిని కుంటుపరుస్తుందన్నారు. ఉత్తర తెలంగాణ అభివృద్ధికి కీలకమైన రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు ముఖ్యమంత్రి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్, కుత్బుల్లాపూర్ అభివృద్ధి చెందడమే కాకుండా.. కరీంనగర్, ఆదిలాబాద్ ప్రయాణం సులభతరం అవుతుందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో ఈ ప్రాజెక్టు ఆలస్యమైందని, ప్రజల అవసరాలను విస్మరించిందని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించామని సీఎం రేవంత్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌ను కలిసి ప్రాజెక్టు అవసరాన్ని వివరించామని తెలియజేశారు. ఈ కారిడార్ కోసం స్థానిక లోక్‌సభ సభ్యుడిగా అనేకసార్లు కేంద్రాన్ని కోరాననీ, కంటోన్మెంట్ బోర్డు సమావేశాల్లో కూడా లేవనెత్తానని గుర్తుచేశారు.

ఈ ప్రాజెక్టు కోసం రక్షణ శాఖకు కేటాయించాల్సిన భూములను కేటాయించలేదని, అలాగే చాంద్రాయగుట్ట రక్షణ శాఖ భూముల లీజును రెన్యువల్ చేయకుండా గత ప్రభుత్వం జాప్యం చేసిన విషయాన్నీ ముఖ్యమంత్రి వివరించారు. అధికారంలోకి రాగానే అధికారులతో సమీక్షించి రక్షణ శాఖకు భూములు అప్పగించామన్నారు. "కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంతో రాష్ట్రానికి కేంద్రం సహకరించింది. పదేళ్ల బీఆర్ఎస్ విధానాలతో ప్రజలకు శిక్ష పడింది ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఎలివేటెడ్ కారిడార్ పూర్తవ్వాలి. ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగాం. రాజకీయాల కోసం కాదు. ఎన్నికలొచ్చినప్పుడే రాజకీయాలు. తర్వాత అభివృద్ధే మా విధానం" అని సీఎం అన్నారు.

ఓఆర్ఆర్ నిర్మాణం, అంతర్జాతీయ విమానాశ్రయం, హైటెక్ సిటీ వంటి అనేక ప్రాజెక్టులు పూర్తి చేసి హైదరాబాద్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని గుర్తుచేశారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట వరకు 6 లేన్లతో 11.3 కిలోమీటర్ల పొడవున నిర్మించబోయే ఈ కారిడార్‌పై ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను తిలకించారు. ప్రాజెక్టుకు సంబంధించిన పలు వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ అడిగి తెలుసుకున్నారు.



# 13న షెడ్యూల్?

**లోక్‌సభ ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వానికి సంకేతాలు!**
**అధికారులు అప్రమత్తం.. క్రియాశీలంగా కలెక్టర్లు.. పనులను త్వరగా పూర్తి చేయండి**
**కిందిస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ.. రెవెన్యూ సిబ్బందికి 8, 9, 10 తేదీల్లో సెలవులు రద్దు**
**రాజకీయ కాక షురూ.. పార్టీలు పారాహుషార్.. ప్రారంభోత్సవాలతో సీఎం రేవంత్ బిజీబిజీ**

**హైదరాబాద్, మార్చి 7 (అక్షరం న్యూస్)**

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 13న వెలువడనుందా..? ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సంకేతాలు అందాయా? దీంతోనే అధికార యంత్రాగాన్ని పరుగులు పెట్టిస్తోందా? ఈ ప్రశ్నలకు ఔననే సమాధానమే వస్తోంది. కలెక్టర్లు క్రియాశీలంగా మారి.. మిగిలిపోయిన పనులు, శంకుస్థాపనలు, భవనాల ప్రారంభోత్సవాలను వెంటనే చేపట్టాలంటూ క్షేత్ర స్థాయి అధికారులను ఆదేశిస్తున్నారు. పనులు వేగంగా

➤ మిగతా 2లో..



# కలిసి గెలుద్దాం

**'కలిసి' కీలక దశకు టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తు**
**చంద్రబాబు, పవన్‌తో అమిత్ షా, నడ్డా భేటీ**
**అసెంబ్లీలో గెలవడం మీకు ముఖ్యమే మాకు ఎక్కువ ఎంపీ సీట్లు ఇవ్వండి**
**370 స్థానాలు లక్ష్యంగా పెట్టుకున్నాం**
**అమిత్ షా, నడ్డా ప్రతిపాదన**
**4 ఎంపీ, 6 అసెంబ్లీల్లో గెలుపు పక్కా**
**ఇంకా ఎక్కువైతే వైసీపీకి అయాచిత లబ్ధి**
**మనసులో మాట చెప్పిన చంద్రబాబు!?**
**ఎన్డీయేలో చేరికపై సుముఖత**



**న్యూఢిల్లీ, మార్చి 7 (అక్షరం న్యూస్):**

ఎన్డీయేలో తెలుగు దేశం, జనసేన చేరిక ఖరారైంది. బీజేపీతో పొత్తు కీలక దశకు చేరుకుంది. పొత్తులో భాగంగా బీజేపీకి ఎన్ని స్థానాలు ఇవ్వాలనే అంశంపై ఢిల్లీలో సుదీర్ఘ చర్చలు జరిగాయి. బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆహ్వానం మేరకు తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు గురువారం సాయంత్రం 5 గంటలకు ఢిల్లీకి చేరుకున్నారు. రాత్రి 8గంటలకు జనసేన అధిపతి పవన్ కల్యాణ్

➤ మిగతా 2లో..

## కరెంటు వాడకంలో కొత్త రికార్డు

**బుధవారం 298.19 మిలియన్ యూనిట్లు నమోదు**
**జీహెచ్ఎంసీలో 10 మిలియన్ యూనిట్ల అధిక వినియోగం**



# 9 పేర్లు ఖరారు!

**కాంగ్రెస్ అభ్యర్థులుగా వంశీచంద్‌రెడ్డి,**
**సునీతా మహేందర్‌రెడ్డి, బొంతు రామ్మోహన్,**
**సురేష్ షెట్కార్, జీవన్‌రెడ్డి, గడ్డం వంశీకృష్ణ,**
**చంద్రశేఖర్‌రెడ్డి, నీలం మధు, రఘువీర్‌రెడ్డి!**
**కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో నిర్ణయం నేడు తొలి జాబితా విడుదల!**
**తెలంగాణ సహా పలు రాష్ట్రాలలోని 60 స్థానాలకు అభ్యర్థుల ఎంపిక**

➤ మిగతా 2లో..



## 370 రద్దుతో సంకెళ్లు తెగాయ్!



**స్వేచ్ఛావాయువులు పీలుస్తున్న జమ్మూకశ్మీరు: ప్రధాని..**
**అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరుతోంది**
**రాష్ట్రాన్ని 2 కేంద్రపాలిత ప్రాంతాలు**
**చేశాక తొలిసారి శ్రీనగర్‌లో పర్యటన**
**రూ.5 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం**

➤ మిగతా 2లో..

శ్రీనగర్, మార్చి 7: రాజ్యాంగంలోని 370 అధికరణ రద్దుతో జమ్మూకశ్మీరు సంకెళ్లు తెగిపోయాయని ప్రధాని మోదీ అన్నారు. స్వేచ్ఛావాయువులు పీలుస్తోందని.. అభివృద్ధిలో నూతన శిఖరాలను అందుకుంటోందని చెప్పారు. 'వికసిత్ భారత్-వికసిత్ జమ్మూకశ్మీరు' పేరిట గురువారమిక్కడ నిర్వహించిన ర్యాలీలో ఆయన ప్రసంగించారు. 2019లో 370 రద్దు, రాష్ట్రాన్ని జమ్మూకశ్మీరు, లదాఖ్ అనే రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చాక ఆయన శ్రీనగర్ రావడం ఇదే మొదటిసారి. వ్యవసాయ-ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే రూ.5 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన ఈ సందర్భంగా ప్రారంభించారు. వీటితో జమ్మూకశ్మీరు మరింత పురోగతి సాధిస్తుందన్నారు. ప్రజల హృదయాలు

## ఎమ్మెల్యే కాలేజీ కూల్చివేత

**అడ్డుకున్న విద్యార్థులు.. స్వల్ప ఉద్రిక్తత**
**కదిలివచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు**
**జడ్జి ఆదేశాలతో కూల్చివేతలు నిలిపివేత**



# 13న షెడ్యూల్?

జరగడానికి.. సిబ్బంది సెలవులను సైతం రద్దు చేస్తున్నారు. వాస్తవానికి 2019లో షెడ్యూల్ మార్చి 10న వెలువడింది. అదే నెల 18న నోటిఫికేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 11న తొలి దశ పోలింగ్ జరిగింది. ఈ దశలోనే తెలంగాణలోని లోక్‌సభ, ఏపీలోని లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరిగింది. ఈసారి షెడ్యూల్ ఈ నెల 13న వస్తుందని కొన్ని రోజుల కిందట ప్రచారం జరిగింది. ఇప్పుడు దానిని బలపరిచేలా వార్తలు వస్తున్నాయి. ఈ ఊహాగానాల రీత్యా రాష్ట్రంలో రాజకీయ కాక రాజుకుంది. మరోవైపు ప్రధాని మోదీ కొద్ది రోజుల నుంచి దేశవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ పలు రాష్ట్రాల్లో సభల్లో పాల్గొంటున్నారు. ఈ సభలు 13వ తేదీనముగియనున్నాయి. అదే రోజు సాయంత్రం లేదంటే మరుసటి రోజు షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని కూడా పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పార్టీలన్నీ ఇప్పటికే అప్రమత్తమయ్యాయి. షెడ్యూల్ జారీతో దేశమంతటా ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. కేంద్ర ప్రభుత్వంతో సహా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలూ ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొత్తగా ప్రారంభించడానికి వీలుండదు. కొత్త పథకాలను ప్రకటించే అవకాశం ఉండదు. అందుకే.. ప్రభుత్వంతో సహా రాష్ట్రంలోనిపార్టీలన్నీ ఎన్నికలకు సంబంధించి విస్తృత కార్యాచరణను ప్రారంభించాయి. ద్వితీయ శ్రేణి నాయకులతో పాటు క్షేత్రస్థాయి కేడర్‌ను పరుగులు పెట్టిస్తున్నాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. అటు ప్రభుత్వ, ఇటు పార్టీ కార్యక్రమాలను చురుగ్గా చేపడుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి నిత్యం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, సభలతో బిజీబిజీగా గడుపుతున్నారు. ప్రత్యర్థులపై వాడివేడి మాటలతో విరుచుకుపడుతున్నారు. ఇతర పార్టీలు కూడా సభలు, సమావేశాలతో దూసుకెళ్తున్నాయి.

ప్రారంభోత్సవాల్లో సీఎం.. పర్యటనల్లో బీఆర్ఎస్, బీజేపీ

సీఎం రేవంత్‌రెడ్డి రోజూ కీలక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడితే కోడ్ ఆటంకంగా మారుతుందన్న ఉద్దేశంతో పలు కార్యక్రమాలను ప్రారంభించేస్తున్నారు. గురువారం మధ్యాహ్నం హైదరాబాద్-కరీంనగర్ మార్గంలో అల్వాల్ వద్ద ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆ వెంటనే బంజారాహిల్స్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. శుక్రవారం (8వ తేదీన) ఓల్డ్ సిటీ మెట్రో రైల్ ప్రాజెక్టు పనులకు ఫరూక్‌నగర్ వద్ద శంకుస్థాపన చేయనున్నారు. మీరాలం ట్యాంకు వద్ద ఎస్‌టీపీ(మురుగునీటి శుద్ధి కేంద్రం), గోల్కొండ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. శనివారం (9న) బైరామల్‌గూడ్ ఫ్లై-ఓవర్‌ను ప్రారంభించి, ఉప్పల్‌లో నల్ల చెరువు ఎస్‌టీపీని ప్రారంభిస్తారు. బోయినపల్లి నుంచి ఆదిలాబాద్ మీదుగా నాగ్‌పూర్ వెళ్లే 44వ నెంబర్ జాతీయ రహదారిపై నిర్మించే ఎలివేటెడ్ కారిడార్‌కు సికింద్రాబాద్ వద్ద శంకుస్థాపన చేస్తారు. 11న భద్రాచలంలో వివిధ పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. 12న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో స్వయం సహాయక బృందాల మహిళలతో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సులో పాల్గొంటారు. ఇలా సీఎం 12 వరకూ బిజీ బిజీగా గడపనున్నారు. మరోవైపు.. బీజేపీ, బీఆర్ఎస్ కీలక నేతలు వివిధ జిల్లాల్లో పర్యటిస్తూ పార్టీ శ్రేణులను అప్రమత్తం చేస్తున్నారు. ప్రజలను ఓట్లు అడిగే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బీఆర్ఎస్ నుంచి కేటీఆర్, హరీశ్‌రావు, బీజేపీ నుంచి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారాన్ని షురూ చేశారు.

అధికారుల హడావుడి ఇలా..

రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు కూడా అప్రమత్తమయ్యారు. ప్రభుత్వం నుంచి అందుతున్న అంతర్గత సందేశాల మేరకు చిన్న చిన్న ప్రారంభోత్సవాలను పూర్తికానిచ్చే పనిలో నిమగ్నమయ్యారు. జిల్లాల స్థాయిలో పూర్తిచేయాల్సిన పనుల వేగవంతంపై దృష్టిసారిస్తున్నారు. ఈ నెల 12వ తేదీకల్లా ఆయా పనులను పూర్తిచేసి ప్రారంభించడానికి కలెక్టర్లు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రస్థాయి కమిషనర్లు, డైరెక్టర్లు కింది స్థాయి అధికారులకు ఈ మేరకు ఆదేశాలు జారీచేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కలెక్టర్లు రెవెన్యూ సిబ్బందికి సెలవులను సైతం రద్దు చేస్తున్నారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో ఎవరూ సెలవు పెట్టడానికి వీల్లేదంటూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గురువారం అంతర్గత ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన ఉన్నదని వాటిలో పేర్కొన్నారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఉన్న ఇతర జిల్లాల్లోనూ కలెక్టర్లు ఇలాంటి ఆదేశాలే జారీచేసినట్లు తెలిసింది.

# 370 రద్దుతో సంకెళ్లు తెగాయ్!

గెలుచుకోవడానికి తాను ఇక్కడకు వచ్చానని తెలిపారు. 370 రద్దుతో కశ్మీరీ యువతకు తమ ప్రతిభను చాటుకునే అవకాశం లభించిందని.. కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. వారికి కొత్త అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. 'ఇవాళ అందరికీ సమాన హక్కులు, సమాన చాన్సులు వస్తున్నాయి. జమ్మూకశ్మీరు దేశానికి మణికిరీటంలాంటిది. పర్యాటక రంగ అభివృద్ధి, రైతుల సాధికారత, యువ నాయకత్వంతో ఈ ప్రాంతం అభివృద్ధి పథాన నడుస్తుంది. ఇది కేవలం ఓ ప్రాంతం కాదు. దేశానికి తలవంటిది. ఇక్కడ 40 పర్యాటక ప్రాంతాలను గుర్తించాం' అని వెల్లడించారు. జమ్మూకశ్మీరు కుటుంబ రాజకీయాలకు బలైందని.. నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కుటుంబ రాజకీయాలపైనే దృష్టిపెట్టాయని.. అవినీతిని ప్రోత్సహించాయని ధ్వజమెత్తారు. తనకు కుటుంబం లేదని ఆర్‌జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలను మోదీ మళ్లీ ప్రస్తావించారు. యావత్ జమ్మూకశ్మీరు ప్రజలు తన కుటుంబ సభ్యులేనన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఏమైనా చేస్తానన్నారు. ప్రజలకు మహాశివరాత్రితో పాటు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రసంగాన్ని ముగించారు. ప్రధాని ప్రారంభించిన అభివృద్ధి ప్రాజెక్టుల్లో రూ.1,400 కోట్ల విలువైన 'స్వదేశీ దర్శన్', 'ప్రసాద్' స్కీంలు, హజ్రత్‌బాల్ దర్గా సమగ్రాభివృద్ధి పథకాలు కూడా ఉన్నాయి. కొత్తగా జమ్మూకశ్మీరు ప్రభుత్వ ఉద్యోగులుగా నియమితులైన 1,000 మందికి మోదీ నియామక పత్రాలు అందజేశారు.

శంకరాచార్య హిల్‌కు మోదీ ప్రణామం

శ్రీనగర్ పర్యటనలో మోదీ తొలుత ఇక్కడి ప్రసిద్ధ 'శంకరాచార్య హిల్"కు చేతులు జోడించి ప్రణామం చేశారు. ఆ ఫొటోలను ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. శ్రీనగర్‌లోని జబర్వాన్ కొండలపైన ఆదిశంకరాచార్య ఆలయం ఉంది. ఏటా ఏప్రిల్‌లో ఆలయ ప్రతిబింబం దాల్ సరస్సులో కనువిందు చేస్తుంది. కాగా, తన 'మిత్రుడు నజీంతో చిరస్మరణీయ సెల్ఫీ' అంటూ మోదీ సోషల్ మీడియాలో ఆసక్తికరమైన పోస్టు పెట్టారు. 'నజీం చేసే గొప్ప పని నన్ను ఎంతగానే ప్రభావితం చేసింది' అని ట్వీట్ చేశారు. పుల్వామాకు చెందిన నజీం 2018 నుంచి తేనె వ్యాపారం చేస్తున్నారు.

# 9 పేర్లు ఖరారు!

**న్యూఢిల్లీ, మార్చి 7 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలోని మొత్తం 17 లోక్‌సభ నియోజకవర్గాలలో తొమ్మిది స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ మేరకు అభ్యర్థుల తొలి జాబితాను శుక్రవారం విడుదల చేసే అవకాశం ఉంది. మహబూబ్‌నగర్ నుంచి చల్లా వంశీచంద్‌రెడ్డి, చేవెళ్ల నుంచి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి, సికింద్రాబాద్ నుంచి బొంతు రామ్మోహన్, జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్, నిజామాబాద్ నుంచి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, పెద్దపల్లి నుంచి గడ్డం వంశీకృష్ణ, మల్కాజ్‌గిరి నుంచి చంద్రశేఖర్‌రెడ్డి, మెదక్ నుంచి నీలం మధు, నల్గొండ నుంచి జానారెడ్డి కుమారుడు రఘువీర్‌రెడ్డిని అభ్యర్థులుగా నిర్ణయించినట్లు సమాచారం. మహబూబాబాద్ నుంచి మాజీ మంత్రి బలరాంనాయక్ వైపే అధిష్ఠానం మొగ్గు చూపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. గురువారం సాయంత్రం ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) సమావేశం జరిగింది. పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో పార్టీ అగ్రనేత సోనియాగాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్, ముఖ్యనేతలు జైరాం రమేష్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అధిర్ రంజన్ చౌదరి, అంబికా సోని, ముకుల్ వాస్నిక్, టీఎస్ సింగ్ దేవ్‌తోపాటు సీఈసీ సభ్యులు పాల్గొన్నారు. తెలంగాణతో సహా పది రాష్ట్రాలకు సంబంధించిన నియోజకవర్గాలలో అభ్యర్థులను నిర్ణయించేందుకు ఆయా రాష్ట్రాల నేతలతో కమిటీ విడివిడిగా సమావేశమైంది. కేంద్రపాలిత ప్రాంతమైన లక్షద్వీపతో పాటు తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఛత్తీసగఢ్, హరియాణా, మేఘాలయ, త్రిపుర, సిక్కిం, మణిపూర్ రాష్ట్రాలలో 60 సీట్లకు అభ్యర్థులను ఖరారు చేయడంపై దృష్టి సారించారు. తొలుత తెలంగాణకు సంబంధించి కమిటీ సమావేశమైంది. రాత్రి ఎనిమిది గంటలకు ప్రారంభమైన సమావేశం దాదాపు అరగంట పాటు సాగింది. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీప్‌దాస్ మున్షీ తదితరులు పాల్గొన్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో ఉన్న రాహుల్‌గాంధీ వర్చువల్‌గా పాల్గొన్నారు. తెలంగాణలోని మొత్తం 17 సీట్లకుగాను తొమ్మిది సీట్లకు అభ్యర్థులను ఖరారు చేసినట్లు తెలిసింది.

ఖమ్మం, భువనగిరి, నాగర్‌కర్నూల్ పెండింగ్

ఖమ్మం, భువనగిరి, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాలలో అభ్యర్థుల ఎంపికపై పీటముడి నెలకొన్నట్లు తెలుస్తోంది. ఖమ్మం నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని టికెట్‌ను ఆశిస్తున్న సంగతి తెలిసిందే. అయితే, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన తమ్ముడు ప్రసాద్‌రెడ్డికి ఖమ్మం టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు మంత్రి తుమ్మల కూడా తన కుమారుడు యుగంధర్‌కు టికెట్ అడుగుతున్నారు. నాగర్ కర్నూల్ సీటుకు డిప్యూటీ సీఎం సోదరుడు మల్లు రవి పోటీ పడుతున్నారు. టికెట్ కోసం ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పదవికి కూడా రాజీనామా చేసినట్లు ఆయన ప్రకటించారు. రెండు రోజుల కిందట పార్టీ చీఫ్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసి టికెట్ కోసం విజ్ఞప్తి చేశారు. గురువారం సీఎం రేవంత్‌రెడ్డితో కూడా ఆయన భేటీ అయి టికెట్‌పై చర్చించారు. గత ఎన్నికలలో అలంపూర్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మాదిగ కోటాలో నాగర్‌కర్నూల్ సీటు తనకు కేటాయించాలని అధిష్ఠానానికి విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే భువనగిరి నుంచి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన భార్యకు టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇక్కడి నుంచే పోటీకి సిద్ధంగా ఉన్నారు. కరీంనగర్ నుంచి ప్రవీణ్‌రెడ్డి, హైదరాబాద్ నుంచి మస్కతితో పాటు ఒక ముస్లిం మహిళా అభ్యర్థి, వరంగల్ నుంచి దొమ్మాట సాంబయ్య పేర్లు అధిష్ఠానం పరిశీలనలో ఉన్నట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఆదిలాబాద్ నుంచి అభ్యర్థిని ఖరారు చేసేందుకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

తొలి జాబితాలోనే రాహుల్!

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎక్కడి నుంచి పోటీ చేయనున్నారో ఆ పార్టీ తొలిజాబితా ద్వారా వెల్లడి కానుంది. రాహుల్ ఎక్కడి నుంచి పోటీ చేస్తారన్నది జాబితా ద్వారా తెలుపుతామని సీఈసీ సభ్యుడు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశనంతరం తెలిపారు. త్వరలో తొలి జాబితాను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందన్నారు.

ఢిల్లీలో సీఎం రేవంత్

సీఎం రేవంత్‌రెడ్డి గురువారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వచ్చిన సీఎం.. కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం అనంతరం యమునా బ్లాక్‌లో ఉన్న తన నివాసానికి వెళ్లారు.

# కలిసి గెలుద్దాం

కూడా వచ్చారు. ఇద్దరూ కలిసి రాత్రి 10.30 గంటలకు అమిత్‌షాతో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా చర్చల్లో పాల్గొన్నారు. గంటన్నర పాటు ఈ భేటీ జరిగింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం... తమకు వీలైనన్ని ఎక్కువ లోక్‌సభ స్థానాలు కేటాయించాలని షా, నడ్డా కోరారు. వాటిని గెలిపించుకునేందుకు గట్టిగా కృషి చేద్దామన్నారు. 8 నుంచి 10 లోక్‌సభ స్థానాలు తమకు కేటాయించాలని కోరినట్లు తెలిసింది. "అసెంబ్లీలో మీరు సాధ్యమైనన్ని సీట్లు గెలిచి అధికారంలోకి రావాలని మాకు తెలుసు. లోక్‌సభలో కనీసం 370 స్థానాలు నెగ్గాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

అందువల్ల ప్రతి మిత్రపక్షం నుంచి సాధ్యమైనన్ని ఎక్కువగా అడుగుతున్నాం" అని బీజేపీ నేతలు చెప్పినట్లు తెలిసింది. అయితే... బీజేపీ ఆశిస్తున్నన్ని స్థానాలు కాకుండా 4 లోక్‌సభ, 6అసెంబ్లీ సీట్లలో పోటీ చేస్తే గెలిచే అవకాశాలు కచ్చితంగా ఉన్నాయని చంద్రబాబు, పవన్ పేర్కొన్నట్లు సమాచారం. ఆ తర్వాత ఒక రాజ్యసభ స్థానాన్ని కూడా కేటాయించవచ్చునని చెప్పినట్లు తెలిసింది. గెలవలేని సీట్లు తీసుకోవడంవల్ల అక్కడ వైసీపీకి ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడినట్లు సమాచారం. షాను కలిసేముందు పార్టీ నేతలు రామ్మోహన్ నాయుడు, కనకమేడల రవీంద్రకుమార్, రఘురామకృష్ణం రాజు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, లావు కృష్ణదేవరాయలు తదితరులతో చంద్రబాబు చర్చలు జరిపారు.

రాష్ట్ర బీజేపీ నేతలతో సమీక్ష...: అమిత్ షా, నడ్డా, రాష్ట్ర సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి మధుకర్... రాష్ట్ర బీజేపీ నేతలతో బుధవారమే సమావేశమయ్యారు. ఏపీలో ఎన్నిసీట్లకు పోటీ చేయాలన్న విషయంపై పొద్దుపోయేదాకా చర్చించారు. విజయావకాశాలు ఉన్న సీట్ల గురించి స్పష్టమైన అంచనాకు రావాలని ఆదేశించారు. దీంతో రాష్ట్ర బీజేపీ నేతలు గురువారం మరోమారు సమావేశమయ్యారు. పొత్తులో భాగంగా టీడీపీని 10లోక్‌సభ, 20 అసెంబ్లీ సీట్లు అడగాలని ప్రతిపాదించినట్లు సమాచారం. నర్సాపురం ఎంపీ అభ్యర్థిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ప్రముఖసినీనటుడు కృష్ణంరాజు సతీమణి పేరును ప్రస్తావించినట్లు సమాచారం. శుక్రవారం కూడా ఢిల్లీలోనే ఉండాలని, చంద్రబాబు, పవన్‌తో చర్చల తర్వాత మళ్లీ పిలిపిస్తామని రాష్ట్ర నేతలకు పార్టీ పెద్దలు చెప్పినట్లు తెలిసింది. పోటీ చేయబోయే స్థానాలపై స్పష్టత వచ్చిన వెంటనే అభ్యర్థుల పేర్లతో సిద్ధంగా ఉండాలని చెప్పినట్లు సమాచారం.

## కరెంటు వాడకంలో
# కొత్త రికార్డు

**హైదరాబాద్, మార్చి 7 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో విద్యుత్తు వినియోగం కొత్త రికార్డులు సృష్టిస్తున్నది. ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో మార్చి మొదటివారంలోనే రికార్డులు బద్దలవుతున్నాయి. బుధవారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్తు వినియోగం 298.19 మిలియన్ యూనిట్లుగా నమోదైంది. నిరుడు ఈ సమయానికి అత్యధిక విద్యుత్తు వినియోగం 297.89 మిలియన్ యూనిట్లు. ఈ ఏడాది ఆ రికార్డును అధిగమించినట్టు అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలోనూ ఇదే పరిస్థితి ఉన్నదని అధికారులు వెల్లడించారు.

జీహెచ్ఎంసీలో నిరుడు గరిష్ఠ విద్యుత్తు వినియోగం 59.53 మిలియన్ యూనిట్లు కాగా.. బుధవారం అత్యధికంగా 69.31 మిలియన్ యూనిట్లు నమోదైంది. ఈ సీజన్‌లో ఇదే అత్యధికం. గరిష్ఠ విద్యుత్తు డిమాండ్ కూడా భారీగా పెరుగుతున్నది. నిరుడు మార్చి 6 నాటికి గరిష్ఠ విద్యుత్తు డిమాండ్ 14,856 మెగావాట్లు ఉండగా, ఈ ఏడాది మార్చి 1 నుంచే 15 వేల మెగావాట్లకుపైగా విద్యుత్తు డిమాండ్ నమోదవుతున్నదని అధికారులు వెల్లడించారు.

బుధవారం ఈ సీజన్‌లోనే అత్యధికంగా 15,403 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ నమోదైందని తెలిపారు. ఇది గత ఏడాది కంటే 573 మెగావాట్లు అధికం. జీహెచ్ఎంసీలోనూ నిరుడు మార్చి 6 నాటికి అత్యధికంగా 2,910 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ నమోదుకాగా.. ఈ ఏడాది ఈ నెల 1 నుంచే 3,000 మెగావాట్ల దాటింది. బుధవారం ఈ సీజన్‌లోనే అత్యధికంగా 3,335 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ నమోదైంది. వ్యవసాయంతోపాటు అన్ని క్యాటగిరీల వినియోగదారులకు నిరంతర విద్యుత్తు సరఫరా అందుబాటులో ఉండటంతో వినియోగం భారీగా పెరిగిందని ప్రభుత్వం తెలిపింది. విద్యుత్తు లభ్యత పుష్కలంగా ఉండటం, ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో మరికొన్ని రోజుల్లో రోజువారీ వినియోగం 300 మిలియన్ యూనిట్లు దాటే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు.

## 18 వ వార్డులో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి : కార్పొరేటర్ శ్రీలత సురేష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 7/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ వార్డులో విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ గోకర్ శ్రీలత సురేష్ గౌడ్ అన్నారు. గురువారం ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్ ఏడిఈని కలిసి 18 వ వార్డులోని వివిధ విద్యుత్ సమస్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని శ్రీ సాయి కాలనీ వివేకానంద కాలనీ, ఓంనగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, వీరబ్రహ్మేంద్రస్వామి కాలనీ, కృష్ణ నగర్ కాలనీలలో ఓల్టేజ్ హెచ్చుతగ్గుల వలన ఇళ్లలో ఎలక్ట్రికల్ పరికరాలు కాలిపోవడం జరుగుతుందన్నారు. అందువలన కొత్త ట్రాన్స్ఫార్మర్స్ అమర్చాలన్నారు. గత కొంత కాలం క్రితం మున్సిపల్ నుండి కొన్ని పోల్స్ వేయడం జరిగిందన్నారు. వాటికి త్రీ ఫేస్ కరెంటు వైరింగ్ అమర్చగలరని విజ్ఞప్తి చేశారు. దానికి ఏడిఇ సామరస్యంగా స్పందించి వేసవి రాకముందే కరెంటు ప్రాబ్లమ్స్ లేకుండా చూస్తామని ప్లేస్ ఉన్నచోట కొత్త ట్రాన్స్ఫార్మర్స్ అమర్చుతామని ప్లేస్ లేని చోట అక్కడ ఉన్న ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంచుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే కాలేజీ
# కూల్చివేత

**హైదరాబాద్, మార్చి 7 (అక్షరం న్యూస్)**

మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిపై ప్రభుత్వం కూల్చివేతల అస్త్రం ప్రయోగించింది. ఆయనకు చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కళాశాల (ఐఏఆర్ఈ) భవనాలను మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నదామర చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో కళాశాల యాజమాన్యం అక్రమంగా నిర్మాణాలను చేపట్టిందనే ఆరోపణపై ఈ చర్యకు పాల్పడ్డారు. గురువారం ఉదయమే పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలతో అక్కడకు చేరుకున్న రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదలశాఖ అధికారులు బ్రేకర్లు, జేసీబీల సహాయంతో తొలుత ఒక భవనం గ్రౌండ్‌ఫ్లోర్ మొత్తం కూల్చివేశారు. అదే సమయంలో కళాశాల విద్యార్థులు ఒక్కసారిగా అక్కడకు దూసుకొచ్చి జేసీబీలకు అడ్డుగా నిలిచారు. ఉద్రిక్త వాతావరణం ఏర్పడడంతో అధికారులు కొద్దిసేపు కూల్చివేతలను నిలిపివేశారు. అనంతరం కళాశాల తరగతులకు సెలవు ప్రకటింపజేసి విద్యార్థులను అక్కడి నుంచి పంపించివేశారు. మరోవైపు అప్పటికే అక్కడికి కళాశాల యజమాని, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, బీ లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు చేరుకున్నారు. అనంతరం గడువు కోరేందుకు అక్కడి నుంచి కలెక్టరేట్‌కు వెళ్లారు. ఇంతలో అధికారులు పోలీసుల బందోబస్తుతో భవనం రెండో అంతస్థును కూడా కూల్చివేశారు. కళాశాల యాజమాన్యం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేయడంతో దానిని పరిశీలించిన న్యాయమూర్తి తాత్కాలికంగా కూల్చివేతలను నిలుపుదల చేయాలని ఆదేశించారు. దీంతో అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు.

ప్రభుత్వానిది కక్ష సాధింపు చర్య: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కేసులు నమోదుచేయించి బెదిరింపులకు దిగుతున్నదని విమర్శించారు. తాము అక్రమణలను సమర్థించడం లేదని, ఏదైనా పద్ధతి ప్రకారం జరగాలని స్పష్టంచేశారు. సోమవారం వరకు కూల్చివేతలు చేపట్టొద్దని స్టాండింగ్ కమిటీ సూచించినప్పటికీ, ఆగమేఘాల మీద కూల్చివేతలు చేపట్టడమేమిటని ప్రశ్నించారు. ఇదంతా సీఎం రేవంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయం కనుసన్నల్లోనే జరుగుతున్నదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎక్కడా అక్రమ నిర్మాణాలు చేపట్టలేదా? వాటిని ఎప్పుడు కూల్చుతారు? అని ప్రశ్నించారు.

ప్రభుత్వ భూములను ఆక్రమించలేదు :మర్రి రాజశేఖర్‌రెడ్డి

కాలేజీ నిర్మాణాలకు అన్ని అనుమతులు పొందినప్పటికీ మున్సిపల్ అధికారులు కూల్చివేతలకు పాల్పడటం ముమ్మాటికీ కక్ష సాధింపు చర్యగానే భావిస్తున్నామని మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. తాము ఎక్కడా ప్రభుత్వ భూములు ఆక్రమించలేదని చెప్పారు. 1995లో మొత్తం 50 ఎకరాలు కొనుగోలు చేసి అప్పటి గ్రామ పంచాయతీ నుంచి అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. తిరిగి 2015లో హెచ్ఎండీఏ అనుమతుల కోసం రూ.95 లక్షలు ఫీజు చెల్లించి రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేశామని, ఆ కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉన్నదని వివరించారు. వారం క్రితం తమకు నోటీసులు ఇవ్వగా దానికి సమాధానం ఇచ్చామని, అయితే మళ్లీ ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారని చెప్పారు. తాము కలెక్టర్‌ను కలిసేందుకు ప్రయత్నించగా, ఆయన అందుబాటులోకి రాలేదని, మరోవైపు కూల్చివేతలను తీవ్రతరం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసే ప్రయత్నం చేయగా, ఆయన అందుబాటులో లేరని, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిశామని తెలిపారు. అన్ని అనుమతులు ఉన్నప్పటికీ అన్యాయంగా జరుగుతున్న కూల్చివేతలు ఆపాలని కోరామని చెప్పారు. విద్యాసంస్థ ఫౌండర్ చైర్మన్ హోదాలోనే తాము వేం నరేందర్‌రెడ్డిని కలిశామని, దీనిని రాజకీయ కోణంలో చూడొద్దని కోరారు.

## ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించాలి : కమిషనర్ శరత్‌చంద్ర

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 7/ అక్షరం న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ఆస్తి పన్ను వడ్డీలో కల్పించిన రాయితీని సద్వినియోగించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర ప్రజలకు సూచించారు. గృహ యజమానులు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని గంధంగూడ విగ్నేశ్వర కాలనీ వాసులను కలిసి వివరించారు. ఈ సందర్భంగా విగ్నేశ్వర కాలనీ వాసులు పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఆస్తి పన్ను వడ్డీలో 90 శాతం రాయితీని కల్పించిందని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు చెల్లించే పన్నులతోనే అభివృద్ధి చేపట్టడం సాధ్యమవుతుందన్నారు. తదుపరి 7 వ డివిజన్ లో డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యలను పరిశీలించారు. 8 వ డివిజన్ లో శివాలయం వద్ద స్వీపింగ్ పనులను పర్యవేక్షించారు. అలాగే శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జవాన్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ జయప్రకాశ్, కాలనీ వాసులు, డీఈఈ జి.యాదయ్య గారు, ఏఈఈ వి. రాజ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్, బిల్ కలెక్టర్ చంద్ర శేఖర్, శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.



# నేడు మహాశివరాత్రి

కోటి సూర్యుల వెలుగుతో సమానమైన ప్రకాశంతో... మాఘ శుక్ల చతుర్దశి నాడు అర్ధరాత్రి వేళ... బ్రహ్మ, విష్ణువుల మధ్య అగ్నిర్జోతిర్లింగం ప్రభవించిన రోజు... మహా శివరాత్రి. పరాశక్తి సృష్టించిన బ్రహ్మ, విష్ణు, రుద్రుల సమన్వయ స్వరూపం పరమశివుడు. ఆయన లింగరూపంలో సాక్షాత్కరించాడు. సమస్త జగత్తు ఆయనలో నిబిడీకృతమై ఉంది. నిరాకార, నిరంజన, నిరామయమైన శివతత్త్వమే ఆ లింగరూపం. శివుణ్ణి ఆ రూపంలోనే కాదు, మూర్తి రూపంలోనూ... అంటే చంద్రశేఖర, అర్ధనారీశ్వరాది రూపాల్లోనూ ఆరాధిస్తున్నాం. అయితే బ్రహ్మరుద్రాదులు కూడా అర్చించినది లింగాకృతినేనని 'లింగాష్టకం'లోని తొలి శ్లోకం స్పష్టం చేస్తుంది. శివలింగం పానవట్టంతో ఆవృతమై ఉంటుంది. అది శివలింగానికి పీఠం. పానవట్టం శక్తికి ప్రతీక. అంటే ఇది అర్ధనారీశ్వర తత్త్వానికి సంకేతం. శివుడు జ్యోతిస్స్వరూపుడు. ఆ జ్యోతి ప్రసరించే కిరణాలు శక్తికి చిహ్నాలు. ఈ రెండూ అభిన్నం... అంటే విడదీయలేనివి. ఈ తత్త్వాన్ని ఆదిశంకరులు 'శివశక్త్యాయుక్తో యది భవతి శక్తః ప్రభవితుమ్' అంటూ విశ్లేషించారు. పీఠంలోని శక్తినీ, లింగాకృతిలోని ఈశ్వర శక్తినీ సమ్మిశ్రితం చేస్తూ ఆరాధించడమే... శివలింగార్చనలోని ఆంతర్యం.



పంచభూత లింగాలలో ఒకటైన (అరుణాచలంలోని) అగ్నిలింగం అనే మాటకు 'అగ్రమునందు ఉన్నవాడు' అని అర్థం. సృష్టికి పూర్వమే ఉన్నవాడనేది విశ్లేషణ. అతడు కాలాగ్ని రుద్రస్వరూపం. కాలం అపరిచ్ఛిన్నం... అంటే 'ఇంత' అనే పరిమితి లేనిది. అనంతమైనది. మన అవగాహనకోసం దాన్ని భూత, భవిష్యత్, వర్తమానాలుగా విభజించుకున్నాం. ఆద్యంతాలు లేని అఖండ చైతన్య స్వరూపమే శివం... మహాకాల స్వరూపమైన శివతత్త్వం. శ్మశానవాసి అయిన శివుడు ఒళ్ళంతా భస్మం ధరిస్తాడు. అది బూడిద కాదు, విభూది. అంటే ఐశ్వర్యం. భోళాశంకరుణ్ణి భక్తితో అర్చిస్తే... విభూదిని అందిస్తాడు. శివరాత్రి పర్వదినాన శివుణ్ణి అభిషేకించి, పంచాక్షరీ మంత్రం జపిస్తూ, జాగరణ చేసి, లింగోద్భవ సమయంలో శివ దర్శనం చేస్తే... ఆయన తన అనుగ్రహాన్ని కురిపిస్తాడు.

# ఉద్యమకారుల కృతజ్ఞత సభకు ఎమ్మెల్యే ఆహ్వానం పత్రం



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 07(అక్షరం న్యూస్)**

మండలంలోని పలు గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కి లంబడి తండ గ్రామంలో స్వాగతం పలికి ఈనెల 12 న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఉద్యమకారుల కృతజ్ఞత సభకు రావాలని వినతి పత్రం అందించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్
ఈ కార్యక్రమంలో చింతకుంట వెంకటరెడ్డి , గుగులోతు పర్ష , ఈరవేన శంకర్ , రవి , అంచల మల్లయ్య , కందుల సదాశివ్ , జంగం కొమరయ్య , సతురి రాజేశం మరియు ఉద్యమకారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# యువతకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే

**నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ ఛైర్మన్ డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్ / మార్చి 7 అక్షరం న్యూస్ /**

నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజుపేట గ్రామానికి చెందిన 10 మంది యువకులకు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటి ఛైర్మన్ డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి మారుమూల ప్రాంతాలకు వెళ్ళాలంటే మళ్లీ లినరేంద్ర మోడీ ప్రధాన మంత్రి కావాలన్నారు..ఈ రాబోయే ఎన్నికల్లో నరేంద్ర మోడీ గెలుపుకై ప్రతి ఒక్క యువకుడు సైనికుల్లగా పని చెయ్యాలని సూచించారు..ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి,నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపెల్లి నర్సింహా రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ ,సీనియర్ నాయకులు బాల్నె జగన్,పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, పట్టణ కౌన్సిలర్ లునావత్ కవిత - వీరన్న తదితరులు పాల్గొన్నారు....

# మంత్రి"పొన్నం ప్రభాకర్ గౌడ్సన్మాన కార్యక్రమం విజయవంతం చేయండి

**రాజయ్య గౌడ్**




**ఓదెల/ పెద్దపల్లి మార్చి 07 (అక్షరం న్యూస్)**

గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ఘన సన్మానం జయప్రదం చేయండికాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. పి రాజయ్య గౌడ్. గౌడ కులస్తులకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగాఓదెల మండలం కొలనురులో విలేకరులతో మాట్లాడుతూ...
మన గౌడ జాతి ముద్దు బిడ్డ బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ ఉద్యమ నేత రవాణా మరియు బిసి సంక్షేమ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ కి తేదీ 10-3 - 2024 ఆదివారం 12 గంటలకు వి కన్వెన్షన్ బొమ్మకల్ కరీంనగర్ లో సన్మాన కార్యక్రమాన్ని గౌడ సోదరులు జయప్రదం చేయగలరని
రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ విద్యార్థి దశలోనే రాజకీయ అరంగేట్రం చేసి కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ గా జిల్లాలో పశుదాన తయారీ కేంద్రం నెల కొలిపి 200 కుటుంబాల కు జీవనోపాధి కల్పించిన ఘనత పొన్నం ది. వేములవాడలోని గౌడ సత్రం ఏర్పాటు చేయడం తెలంగాణ ఉద్యమం అద్భుతంగా నడుస్తున్న సమయంలో తెలంగాణ వాదాన్ని తన గొంతుకగా చేసుకొని అధికార పక్షం నుండి ఒత్తిల్లు ఉన్నప్పటికీ ప్రజలు తెలంగాణ వాదాన్ని గట్టిగా వినిపించిన నేత మన పొన్నం ప్రభాకర్ గారు. పార్లమెంట్లో తెలంగాణ బిల్ 0 ప్రవేశ పెడుతున్న సందర్భంలో ఆంధ్ర ఎంపీలు ప్రయోగించిన పెప్పర్ స్ప్రే లాంటి లాంటి విష ప్రయోగాలను సైతం భయపడకుండా ప్రాణాలకు తెగించి కొట్లాడిన ఉద్యమ కెరటం మన పొన్నం. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడడమే కాకుండా గీతా కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడంలో ముందున్నారు గౌడ పేద విద్యార్థుల కోసం జిల్లా కేంద్రంలో మూడున్నర కోట్ల రూపాయలతో వసతి గృహాన్ని నిర్మించటం జరిగింది కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా జిల్లా కేంద్రంలో మాత శిశు సంరక్షణ కేంద్ర ఆస్పత్రి భవనాన్ని అన్ని హంగులతో ఏర?

# దర్మకర్తల మండలి కోసం దరఖాస్తుల స్వీకరణ.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 7,అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని, పూసల'లో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయానికి 5 గురు సభ్యులతొ కూడిన దర్మకర్తల మండలిని ఏర్పాటు చేస్తామని ధర్మాదాయ శాఖ, వరంగల్ జోన్ ఉప కమీషనర్ టి. శ్రీకాంత రావు ఒక ప్రకటన లో తెలిపారు.ఆసక్తి గలవారితో పాటు వ్యవస్థాపక కుటుంబ సభ్యులు 20 రోజులలోగా ఉప కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, వరంగల్ కు, లేదా సహాయ కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, కరీంనగర్ కు దరఖాస్తులు పంపవలసిందిగా తన ప్రకటనలో పేర్కొన్నారు.



# కరాటే ఆత్మరక్షణకు ఎంతో దోహదపడుతుంది...!

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

కేరళ మోడల్ స్కూల్ విద్యార్థులను అభినందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, మార్చి - 07 (అక్షరం న్యూస్):**

వేములవాడ పట్టణంలో ఆదివారం మహాలింగేశ్వర గార్డెన్లో ఓకినవ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో పట్టణంలోని కేరళ మోడల్ పాఠశాలకు చెందిన16 మంది విద్యార్థులు కరాటే పోటీల్లో కటాస్ వివిధ విభాగాల్లో బంగారు, వెండి, కాంస్య పత కాలు సాధించారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మెడల్స్, సర్టిఫికెట్ అందజేసే అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల పిల్లలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. అమ్మాయిలు తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. అలాగే కరాటేకి ప్రోత్సహిస్తున్న తల్లితండ్రులను అభినందించారు. పిల్లలకి కరాటే శిక్షణ ఇప్పిస్తున్న స్కూల్ కరెస్పాండెంట్ సతి, మనోజ్ కుమార్ లను అలాగే విద్యార్థులు మెడల్స్ సాధించుటకు కృషిచేసిన కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్ ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశాల్ కుమార్. విద్యార్థుల తల్లదండ్రులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ గా బింగి మహేష్ ఎన్నిక...!







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి - 07 (అక్షరం న్యూస్):**

వేములవాడ మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న వైస్ చైర్మన్ పదవి భర్తీ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు మార్చి 7న గురువారం వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించడం జరిగింది. మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికలు అదనపు కలెక్టర్ పూజరి గౌతమి ఆధ్వర్యంలో నిబంధనల ప్రకారం నిర్వహించారు. వేములవాడ మున్సిపాలిటీలోని 28 వార్డు సభ్యులు, ఎక్స్ ఆఫీసు సభ్యులైన ఎమ్మెల్యే మొత్తం 29 మంది హాజరయ్యారు. బింగి మహేష్ వైస్ చైర్మన్ కావడానికి మద్దతుగా అసమ్మతి బిఆర్ఎస్ కౌన్సిలర్ లు యాచమనేని శ్రీనివాస్ రావు, రెండో వార్డు సభ్యులు జయ జడల శ్రీలక్ష్మి ముప్పిడి సునందనల మద్దతుతో పాటు బిజెపి కాంగ్రెస్ సభ్యుల మద్దతు, ఎక్స్ ఆఫిసియో సభ్యులైన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మద్దతు తెలపడంతో మొత్తం 29 (28 కౌన్సిలర్లు, 1 ఎక్స్ ఆఫిసియో) మందిలో 18 మంది మద్దతు తెలుపడంతో బింగి మహేష్ వైస్ చైర్మన్ గా ఎంపికయ్యారు.

# ఆలయాలకు ధర్మకర్తల మండలీల నియామక ఉత్తర్వులు.

## ఎమ్మెల్యే కృషీతోనే సాధ్యం : ట్రస్ట్ బోర్డు చైర్మన్లు.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి7, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆలయాలకు ధర్మకర్తల మండలిల నియామక ఉత్తర్వులను రాష్ట్ర దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ జారీ చేశారు.శ్రీ శివాలయంచైర్మన్,అల్లెంకి సత్యనారాయణ.డైరెక్టర్లు,చేపూరి రవీందర్ గౌడ్,దూడం లింగమూర్తి,గందె రాజు, న్యాతరి శ్రీలత.శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం.చైర్మన్,పల్లా మురళి, డైరెక్టర్లుఎలిగేటి రాజేశం,ముస్త్యాల శ్రీదేవి, న్యాతరి దుర్గయ్య,ఒజ్జ సుమన్,పూసాల- శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయం, చైర్మన్,వేగోళం శంకర్.డైరెక్టర్లు: జూలూరి శ్రీనివాస్,కనుకుంట్ల ప్రమీల,పెగడ శ్యామ్ సుందర్, పిట్టల రమేష్.
శ్రీ పెరిగిద్ద హనుమాన్ ఆలయం.చైర్మన్.ఆకుల రామేశ్వర్ రెడ్డి, డైరెక్టర్లు: కత్తెర్ల పోచమల్లు,కోట శ్రీనివాస్,న్యాతరి సాయిరాం,పిడుగు విమల,కు నియామక ఉత్తర్వులు అందచేశారు.ఈ సంధర్భంగా ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ లు, డైరెక్టర్లు మాట్లాడుతూ,తమ నియామకాన్ని, ప్రతి పాదించి,కృషి చేసిన ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయ రమణారావు, ధన్యవాదాలు తెలిపారు.తమకు సహకరించిన నాయకులు జెడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు, పార్టీ సీనియర్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, పార్టీ కౌన్సిలర్లకు, పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్బయ్య గౌడ్, మాజీ అధ్యక్షుడు కుమార్ కిషోర్, ముస్త్యాల రవీందర్ లకు ట్రస్ట్ బోర్డు అధ్యక్షులు, డైరెక్టర్ లు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం...!

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, మార్చ్ - 07 (అక్షరం న్యూస్):**

కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకొని నిర్వీర్యం చేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. గురువారం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఏఐసీసీ,పీసీసీ ఇచ్చిన పిలుపుమేరకు వేములవాడ పట్టణంలోని ఎస్బిఐ శాఖ ముందు మహాధర్నా కార్యక్రమాన్నీ నిర్వహించారు..వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇటీవల బీజేపీ యొక్క ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని భావించి నిషేధం విధించిందని అన్నారు..ఈ పథకం ద్వారా స్వీకరించిన విరాళాలను బహిర్గతం చేయాలని అన్ని రాజకీయ పార్టీలకు ఎన్నికల విరాళాలపై పూర్తి సమాచారాన్ని మార్చి 6 లోపు బహిరంగపరచాలని,ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ని కోర్టు ఆదేశించిందని కానీ దానికి అనుగుణంగా నడుచుకోవాల్సిన బిజెపి ప్రభుత్వం దాతల గురించిన సమాచారం పబ్లిక్‌గా ఇస్తే,కార్పొరేట్‌లతో తన సంబంధాలను బహిర్గతం అవుతుందని భయపడుతుందన్నారు..
బీజేపీ ఆందోళన చెందుతూ ఎలక్టోరల్ బాండ్సమాచారాన్ని పంచుకోవద్దని మోడీ ప్రభుత్వం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాపై ఒత్తిడి తెస్తూ పెత్తనం చెలయిస్తోందని అన్నారు..కోర్టు నిర్ణయంతో ఎన్నికల్లో నల్లధనానికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక చర్యగా ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు స్వాగతించాయి అన్నారు..ఎలక్టోరల్ బాండ్ పథకం ప్రవేశపెట్టినప్పటి నుండి బీజేపీ పార్టీ ఒక్కటే 26,566.11 కోట్లను అందుకుంది,ఇది మొత్తం ఎలక్టోరల్ బాండ్లలో 55% ఉందన్నారు.ఎలక్టోరల్ బాండ్ వివరాలను పంచుకోవడానికి జూన్ వరకు పొడిగించాలని కోరుతూ ఎస్బిఐతో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు వేయించిందన్నారు.. భాజపా ఆర్థిక అవకతవకలను, నల్లధనం మూలాన్ని దాచిపెట్టేందుకు ఎస్‌బీఐని బిజెపి ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని ఆరోపించారు.. వచ్చే ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ, ప్రభుత్వ రంగ సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్తారని అన్నారు..

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని సహజను సన్మానించిన డీఈఓ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 07 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ట్రిపుల్ ఐటీ విద్యార్థిని నగునూరి సహజ ను గురువారం పెద్దపల్లి డీఈవో డి.మాధవి సన్మానించారు. బేగంపేటకు చెందిన నగునూరి సతీష్-శైలజల కూతురు సహజ రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 8 వ తరగతి వరకు, బేగంపేట ప్రభుత్వ పాఠశాలలో 9,10 వ తరగతి పూర్తి చేసింది. బాసర ట్రిపుల్ ఐటీ లో 6 సంవత్సరల కోర్సులో చేరింది.రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని, ప్రస్తుతం బీ.టెక్ (ఈ.సి.ఈ) ఫస్ట్ ఇయర్ విద్య ను అభ్యసిస్తుంది. ముంబై కి చెందిన సిమెన్స్ కంపెనీ స్కాలర్ షిప్ కి ఎంపిక అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలో చదివి , ఉన్నత విద్యా కూడా ప్రభుత్వ కళశాల లో చదవడం పై డీఈవో మాధవి ఈ విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.వో పల్లేపాటి సంపత్ రావు, హెచ్.ఎం వేగోలపు సదానందం, తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఎంపిటిసి దర్ముల రాజ సంపత్, మాజీ విద్య కమిటీ ఛైర్మెన్ నగునూరి శ్రీనివాస్, మాజీ హెచ్.ఎం కొప్పుల శ్రీపాద రావు, కాంప్లెక్స్ హెచ్.ఎం తోము శోభన్ రావు, మండల నోడల్ అధికారి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 7, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణం లోని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం రోజు ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ముఖ్య అతిథిగా శ్రీవాణి విద్యాసంస్థల చైర్మన్ లయన్ డాక్టర్ రేకులపల్లి విజయ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు తమ శక్తి సామర్థ్యాలను స్వయంగా తెలుసుకొని వారికి ఇష్టమైన రంగాలలో రాణించాలనీ, రాజకీయాలలో కూడా అవకాశాలు అందిపుచ్చుకొని సమాజ మార్పులో తమ వంతు బాధ్యత నిర్వహించాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ శ్రీవాణి విద్యాసంస్థలు అమ్మాయిలకు నాణ్యమైన విద్య అందించాలని సదుద్దేశంతో సుల్తానాబాద్ లో కార్పొరేట్ స్థాయి కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర మహిళలను ఈ సందర్భంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ మహిళా అధ్యాపకురాలు రజిత అనిత, శ్వేత అధ్యాపక అధ్యాపకేత్ర బృందం విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో రాణించాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి

**పెద్దపల్లి టౌన్ మార్చి 07 అక్షరం న్యూస్**

మహిళా దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో ముందస్తు మహిళా దినోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి హాజరయ్యారు ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిల్లల పట్ల శ్రద్ధ వహించి సమాజంలో వారికంటూ ఒక గుర్తింపు వచ్చేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు మహిళల అభివృద్ధి కోసం మన దేశంలో మహిళా నారీమణులు పోరాటం చేశారని వారి త్యాగఫలమే నేడు సమాజంలో మహిళా మణులు ఎంతో కొంత అయినా అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని అన్నారు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం అనేది హక్కులు సాధికారత సమానత్వం కోసం మహిళలు చేసే పోరాటానికి సంకేతకంగా చెప్పుకునే రోజు మార్చి 8 అన్నారు నేడు మహిళా దినోత్సవం అని మహిళలు చేసిన పోరాటాలు సాధించిన విజయాలు చెప్పుకుంటామని మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సోదరీమణులందరికీ మున్సిపల్ కౌన్సిల్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా చైర్ పర్సన్ మహిళా సోదరీమణుల మధ్య కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియ జేశారు అనంతరం మున్సిపల్ కౌన్సిల్ తరపున నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు చైర్ పర్సన్ కమిషనర్ మరియు కౌన్సిలర్లు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లైసెట్టి బిక్షపతి పెద్ది గీతాంజలి వెంకటేష్ గాదే మాధవి గార్లు మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ ఏఈ సతీష్ సీనియర్ అకౌంటెంట్ సంతోష జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ మున్సిపల్ సిబ్బంది మరియు మహిళ సంఘం సభ్యులు మహిళ సోదరీమణులు పాల్గొన్నారు



# ఎన్ హెచ్ ఎం స్కీం ఉద్యోగులను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలి.

**పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి.**
**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్.**
**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా.**

**నాగర్ కర్నూల్ మార్చి 7 (అక్షరం న్యూస్)**

నేషనల్ హెల్త్ మిషన్ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులందరిని ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని అలాగే పెండింగులో ఉన్న 3నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అన్నారు,సుప్రీంకోర్టు కోర్ట్ తీర్పు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు,గురువారం నాగర్ కర్నూల్ జిల్లా డి ఎం' హెచ్ ఓ కార్యాలయం ముందు సెకండ్ ఏఎన్ఎంలు ఉద్యోగుల ధర్నా నిర్వహించారు చ,అనంతరం ఇన్చార్జి డి ఎం హెచ్ ఓ రవికుమార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందిలి. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద బడుగు ప్రజలకు సేవ అందించడంలో ఎన్హెచ్ఎం స్కీం లో పనిచేస్తున్న ఉద్యోగులు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారు,ప్రభుత్వం వీరిని శ్రమదోపిడికి గురిచేస్తుందని అన్నారు,ముఖ్యంగా కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పని చేశారని గుర్తు చేశారు,కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు,అలాగే 7 నెల ఏరియాస్ బకాయిలు వెంటనే ఇవ్వాలని అన్నారు ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఒకటవ తేదీన వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,ముఖ్యంగా 2 వ ఏ ఎన్ ఎం లు గతంలో సమ్మె చేసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసి సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చింది. కాని నేటివరకు హామీని




అమలు చేయడం లేదని అన్నారు,ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మధ్యాహ్నం భోజనం పథక వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చిన్నపాగ శీను వాసులు సెకండ్ ఏఎన్ఎంల సంఘం ఏఐటీయూసీ అనుబంధం జిల్లా అధ్యక్షురాలు ఫర్వీన, సెకండ్ ఏఎన్ఎం జిల్లా నాయకురాలు హిమబిందు, నాయకురాలు పద్మ , భాగ్యమ్మ, పార్వతి, రాజేశ్వరి, షాహిన్, ఇందిరా, సావిత్రి, బుజ్జి, సీతలి వీరితోపాటు 95 మంది తోపాటు పాల్గొన్నారు,

# ఇసుక లభ్యతపై కట్టుదిట్టమైన నివేదిక సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -07 అక్షరం న్యూస్**

జిల్లాలోని ఇసుక రీచ్ లలో ఉన్న ఇసుక లభ్యతపై కట్టు దిట్టమైన నివేదిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి జిల్లాలో ఉన్న 26 ఇసుక రీచ్ లను మరోసారి మైనింగ్, రెవెన్యూ, భూగర్భ జలాలు, నీటి పారుదల శాఖ, టిఎస్ఎండిసి శాఖలు సంయుక్తంగా పరిశీలించి, అక్కడ అందుబాటులో ఉన్న ఇసుక పై కట్టుదిట్టమైన నివేదిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో నిర్వహించే నీటిపారుదల ప్రాజెక్టు పనులకు, ప్రభుత్వ కార్యక్రమాలకు ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, సాయంత్రం 6 గంటల తరువాత ఇసుక రీచ్ లో నుండి ఎట్టి పరిస్థితుల్లోనూ వే బిల్లు జారీ చేయవద్దని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మైనింగ్ శాఖ ఎడి సాయి నాథ్, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యను అభ్యసించడంలో పిల్లలపై ఒత్తిడి పెంచవద్దు

**-బోధన దృశ్య పరికరాల ద్వారా బోధించండి**
**-పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 07 అక్షరం న్యూస్:**
ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించడంలో పిల్లలపై ఒత్తిడి పెంచవద్దని పెద్దపల్లి జిల్లా డీఈవో డి.మాధవి అన్నారు. గురువారం రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో టి.ఎల్.ఎం కార్నివాల్ కార్యక్రమమును ఆమె వీక్షించారు. ముఖ్యంగా బోధన అభ్యాసక పరికరాలు, దృశ్య పరికరాల ద్వారా విద్యా సులువుగా గ్రహించి అర్థం చేసుకుంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఎంతో పెద్ద స్థాయిలో ఉన్నారని అన్నారు. విద్యార్థులు తాము నేర్చుకున్న విద్యను బోధన పరికరాల ద్వారా అధికారుల ముందు ప్రదర్శించారు. మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు రూ.5 వేలు( బోధన పరికరాల), మాజీ హెచ్.ఎం కొప్పుల శ్రీపాద రావు రూ.3 వేలు (వై.ఫై) కొనుగోలుకు విరాళాలు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను డీఈవో డి.మాధవి అభినందించారు. హెచ్.ఎం వెగొలపు సదానందం అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎం.ఈ.వో పల్లెపాటి సంపత్ రావు, కాంప్లెక్స్ హెచ్.ఎం తూము శోభన్ రావు, నోడల్ అధికారి కొమురయ్య, షేక్, ఎంపీటీసీ దర్మల రాజ సంపత్, మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, మాజీ హెచ్.ఎం కొప్పుల శ్రీపాద రావు,మాజీ పాఠశాల విద్య కమిటీ చైర్మన్ నగునూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి కళాశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి టౌన్ మార్చి 07 అక్షరం న్యూస్**
గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ డాక్టర్ డి హేమంత్ కుమార్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులను ఉద్దేశించి వారు ప్రసంగిస్తూ అనేక రంగాలలో మహిళలు ముందంజలో ఉంటున్నారని అనేక రంగాలలో మహిళలు రాణిస్తున్నారని రాజకీయాలలో ప్రభుత్వ ఉద్యోగ రంగంలో సాఫ్ట్వేర్ రంగాలలో డాక్టర్లుగా లాయర్లుగా పోలీసు వ్యవస్థలో మరియు ఆర్మీ రంగంలో పైలట్లుగా రాణిస్తున్నరని తెలియజేశారు ప్రతి ఒక్క మహిళ రాణి రుద్రమదేవిల ఝాన్సీ లక్ష్మీబాయిల ధైర్య సాహసాలు ప్రదర్శించాలని తెలియజేశారు సమాజంలో స్త్రీ తల్లిగా చెల్లిగా భార్యగా అనేక బాధ్యతలు పోషిస్తుందని మన భారత సమాజంలో స్త్రీకి ప్రత్యేక గౌరవం ఉందని స్త్రీని మన భారతదేశంలో గొప్పగా పూజిస్తారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎన్.శ్రీనివాస్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పెద్దపల్లి మరియు కే.శ్రీధర్ వైస్ ప్రెసిడెంట్ బార్ అసోసియేషన్ పెద్దపల్లి వారు పాల్గొన్నారు డిస్ట్రిక్ట్ కోర్ట్ ఆఫ్ పెద్దపల్లి జూనియర్ అసిస్టెంట్ తేజస్విని జి.కవిత టైపిస్ట్ కావ్య శ్రీ ఫీల్డ్ అసిస్టెంట్ ని గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ అల్లెంకి రజనీ దేవి ఘనంగా సన్మానించారు మరియు ఈ కార్యక్రమంలో భాగంగా గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవిని మరియు ఉపాధ్యాయురాల్లను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే రవీందర్ మరియు లెక్చరర్స్ పాల్గొనడం జరిగింది

# చిన్న, చిన్న మార్పులతో మహిళా సాధికారత సాధ్యం

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-మన ఇంటిలో అబ్బాయిలను, అమ్మాయిలను సమానంగా చూడాలి**
**-మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించాలి**
**-అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -07 అక్షరం న్యూస్**

మన ఇంట్లో మనం అవలంబించే చిన్న, చిన్న మార్పులతో మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి మహిళలను మరొకరు అభివృద్ధి చేయాల్సిన అవసరం లేదని, తమకు తాముగా అన్ని రంగాలలో రాణించగల సత్తా మహిళలకు ఉందని కలెక్టర్ అన్నారు. మహిళలు అన్ని రంగాలలో పనిచేసేందుకు ముందుకు వచ్చి తమ పాత్ర పోషించి నప్పుడు అభివృద్ధి చెందిన సమాజం సాధ్యమవుతుందని అన్నారు. ఇంటిలో మనం అబ్బాయిలను, అమ్మాయిలను ఒకే రీతిలో చూడటం ప్రారంభించాలని, బాలికలను కొన్ని రంగాలకు మాత్రమే పరిమితం చేయవద్దని, మగవారితో సమానంగా వారికి క్రీడలు, సైన్యం, మొదలగు రంగాలలో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మన ఇంటిలో ఆహారపు అలవాట్లలో సైతం ఎటువంటి భేదం చూపించవద్దని కలెక్టర్ సూచించారు. విద్య, ఆహారం, ఆర్థిక అంశాలలో మహిళలను సమానంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలని, దానితోనే మిగిలిన రంగాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,లి మహిళలు బలమైన నమ్మకంతో ప్రతి రంగంలోనూ ఎదగాలని అన్నారు. మహిళలు ఒక పని ప్రారంభించే ముందు అన్ని రకాల ఆలోచించుకుని పక్కాగా చేస్తారని, బయట పనులతో పాటు కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న లిపెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి మాట్లాడుతూ,లి మహిళలు ఆర్థికంగా ఎదగాలని, మన అవసరాలకు ఇతరులపై ఆధారపడకుండా ఉండాలని అన్నారు. వినూత్న ఆలోచనలతో మహిళలు వాణిజ్య రంగంలో సైతం రాణించాలని, చిన్న,చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప ఆర్థిక శక్తిగా ఎదగాలని ఆమె సూచించారు. మన ఇంటిలో ఉన్న ఆడపిల్ల ఎలా ఉండాలని కోరుకుంటామో, అదేవిధంగా మన ఇంటికి వచ్చిన మహిళను మనం జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. మన పిల్లలకు చిన్నతనం నుంచే మహిళలను గౌరవించడం నేర్పించాలని తెలిపారు.అనంతరం మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళ ప్రజా ప్రతినిధులు, జిల్లా మహిళా అధికారులు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళ ఉద్యోగులను ఘనంగా సన్మానించి మెమెంటో, ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు. అంతకు ముందు మహిళ దినోత్సవ వేడుకల సందర్భంగా మహిళా ఉద్యోగులు చేసిన నృత్య ప్రదర్శనలు అద్భుతంగా వీక్షకులను ఆకట్టుకున్నాయి. లిమహిళలపై వనరులు వెచ్చించండి దేశ పురోగతిని వేగవంతం చేయండిలి అనే నినాదానికి మద్దతు తెలుపుతూ జిల్లా సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ బోర్డుపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్ పర్సన్ రేణుక, జూలపల్లి ఎంపీపీ రమ, ఎలిగేడు ఎంపీపీ స్రవంతి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు క్రీడలో రాణించాలి

**- డీజీఎం పర్సనల్ -మహిళలకు ఆటల పోటీలు ప్రారంభం**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 07 అక్షరం న్యూస్:**
మహిళలు క్రీడలలో రాణించాలి సమాజ అభివృద్ధిలో మహిళలదే కీలక పాత్ర అని పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి అన్నారు..అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళ లకు గురువారం స్థానిక సి.ఇ.ఆర్. క్లబ్ నందు వివిధ ఆటల పోటీలను నిర్వహించడం జరిగినది. ఇట్టి ఆటల పోటీలను పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సంఖ్యలో మహిళలు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని, గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి సంస్థ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు ఈ నెల 11 వ తేదీన స్థానిక కమ్యూనిటీ హాలు లో నిర్వహించనున్న మహిళ దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.వై పి.ఎం గుర్రం శ్రీహరి,సంయుక్త కార్యదర్శి ఆర్. ఉమాదేవి, సేవా కో ఆర్డినేటర్ బీ.రాయమల్లుతో పాటు సేవా సభ్యులు, ఇతర మహిళలు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో...!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి – 07 (అక్షరం న్యూస్):
మహిళ లేనిదే మానవాళికి మనుగడ లేదు కాదు అనడానికి మన సమాజం అడ్డు రాదుతరుణి ఈ జగతికి నీవొక వరం అమ్మలా చెల్లిలా ఆలీలా అన్ని పాత్రలకు చేస్తావు సమన్యాయం అతివలకే సాధ్యం ఈ ఏకాపత్రాభినయం అందుకు ఏమిచ్చి తీర్చలేము నీ ఋణం ఆలనలో లాలనలో పాలనలో అవలీలగా ఆరితేరిన అతివలు అనాలి మిమ్మల్ని అసమాన ప్రతిభావంతులు అన్నిరంగాల్లో ఉన్నాయి మీ చేతులు అనుకుంటే మారుస్తారు విధి తలరాతలు అయ్యారు మీరు మానవాళికి ఆదర్శమూర్తులు అందుకు ఆధారాలు అనేకమున్నాయి చరిత్రలో ధీరవనితల గాథలు
మగువ తెగువ ముందు మూగబోవా మగాడి చిందు నిరంతరం పనిచేసే యంత్రాలైన చిన్నబోవా నీ అలుపెరుగని సేవ ముందు ఆమే కున్న ఓపిక యందు అతనికి లేకపోయే నయాపైసా వంతు.
అందుకే మూకుమ్మడిగా చెపుతున్నారు జనాలు ఆడవాళ్ళందరికి నీరాజనాలు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ టీం.

కరీంనగర్/సైదాపూర్,మార్చి07(అక్షరం న్యూస్):మండలంలోని గొడిశాల గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను నేషనల్ రిమోట్ సెన్సింగ్(ఎన్ఆర్ఎస్) టీం సభ్యులు జోషి,బూర్ల అనిల్ కుమార్ సైంటిస్టులు,సిఆర్డి నుండి అభయ్ కుమార్ లు పర్యటించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఫారం పాండ్స్,భూగర్భ జలాల పెంపు,ఫీడర్ ఛానెల్స్, వ్యవసాయ సాగు పెరుగుదల, హరితహారం,గ్రామంలో చేపట్టిన హార్టికల్చర్ పండ్ల తోటలు,నర్సరీ,పల్లె పకృతి వనాలు,ఇతర ఉపాధి హామీ పథకం పనులను సమీక్షించారు.ఇక్కడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి యాదగిరి,ఏపీవో రాణి,ఈసి శ్రీధర్,టిఏలు మధు,అశోక్, పంచాయితీ సెక్రటరీ సుమన్,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఎన్ఆర్ఎస్ సైంటిస్టులు గ్రామంలో చేపట్టిన పనుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.



# ఫలించిన డిప్యూటీ సీఎం కృషి

**సింగరేణికి తాడిచర్ల బొగ్గు బ్లాక్ కేటాయింపు..**
**కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద జోషి,**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మధ్య కుదిరిన ఒప్పందం...**

**ఖమ్మం/ తల్లాడ మార్చి 7 (అక్షరంన్యూస్)**

సింగరేణిని బలోపేతం చేసేందుకు తాడిచెర్ల బ్లాక్ 2 బొగ్గు గని కేటాయించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గురువారం ఢిల్లీలో కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద జోషికి విజ్ఞప్తి చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తాడిచెర్ల రెండవ బ్లాక్ 2 బొగ్గు గని కేటాయింపుకు పూర్తి అనుకూలత ఉందని డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. డిప్యూటీ సీఎం విజ్ఞప్తి మేరకు కేంద్రమంత్రి సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. త్వరలో సింగరేణి కాలరీస్ కు కేంద్రం నుంచి బొగ్గు గని కేటాయింపుకు సంబంధించిన ముందస్తు అనుమతి లేఖను





ఇస్తామన్నారు. తాజా గని కేటాయింపుతో సింగరేణిలో ప్రతి ఏడాది ఐదు మిలియన్ టన్నుల ఉత్పత్తి పెరగనుంది. 30 ఏళ్ల పాటు కొత్త గనిలో తవ్వకాలు జరుపుకునేందుకు అవకాశం ఏర్పడింది. తాడిచర్ల బ్లాక్ 2 కొత్తగని ద్వారా 30 ఏళ్ల జీవితకాలంలో 182 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలను వెలికి తీసేందుకు అవకాశం ఏర్పడింది. సింగరేణికి కేటాయించిన ఒరిస్సా రాష్ట్రంలోని నైనీ బ్లాక్ లోను సింగరేణి బొగ్గు ఉత్పత్తికి అడ్డంకులు తొలగించేందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడాలని కేంద్ర మంత్రుని డిప్యూటీ సీఎం కోరగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ చర్చల్లో డిప్యూటీ సీఎం వెంట సింగరేణి కాలరీస్ చైర్మన్ బలరాం నాయక్,సిఎండి సయ్యద్ అలీ రిజ్వీ,డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ సింగరేణి డైరెక్టర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కడియం శ్రీహరి



జనగామ జిల్లా /రఘునాథ పల్లి/( అక్షరం న్యూస్) మార్చి 7 :మండలంలోని ఖిలాషాపుర్ గ్రామానికి చెందిన యామంకి రాధిక మృతిచెందాగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు నివాళులు అర్పించిన వారిలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మారుజోడు రాంబాబు, జెడ్పిటిసి బోల్లం అజెయ్,మండల అధ్యక్షులు వారా ల రమేష్ యాదవ్, కుమార్ గౌడ్, నాయకులు గ్రామనాయకులు కడియం యువసేన సభ్యులు నివాళులు అర్పించా రు

## ఓటు వినియోగంపై విస్తృత ప్రచారం



హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 07(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ఓటుహక్కు వినియోగంపై అధికారులు అవగాహన కల్పించారు. భీమదేవరపల్లి మండలంలో గురువారం ఓటు హక్కు వినియోగంపై స్వీప్ కార్యక్రమంలో భాగంగా విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. భీమదేవరపల్లి మండలంలో ర్యాలీ చేపట్టి, మానవహారంగా ఏర్పడి ప్రతి ఒక్కరూ ఓటు వేయడం సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని సూచించారు. ముందుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత, ఎంపీడీవో వీరేశం, డిఎల్పిఓ సుదర్శన్, ఎం పీ ఓ నాగరాజు, ఏపిఎం దేవానంద్, మండల శాఖ అధికారులు మహిళలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ కోసం శ్రమిద్దాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి 7:

త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సమిష్టిగా శ్రమిద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ కేంద్ర సాయుధ బలగాలకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించెందుకు రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు కేంద్ర 58 వ సి. ఆర్. పి. ఎఫ్ బెటలియాన్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాముచ్చటించ్చారు. ఈ సందర్భంగా కేంద్ర బలగాలు నిర్వహిస్తున్న విధులపై పోలీస్ కమిషనర్ ఆరా తీయడంతో పాటు ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ కేంద్ర బలగాలకు పలు సూచలు చేశారు. ప్రశాంతమైన వాతావరణం ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతి భద్రతలను రక్షిస్తూ ఇతర విభాగాల చెందిన అధికారులతో సమన్వయం తో పని చేయాలనీ పోలీస్ కమిషనర్ కేంద్ర బలగాలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ రూరర్ సీఐ ఈ శ్రీనివాస్ యాదవ్,ఎస్. ఐ ది. నరేష్ తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆవోపా ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నాగర్ కర్నూల్ మార్చి 7 (అక్షరం న్యూస్)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకొని ఆవోపా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అవోపా తరఫున మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. పాఠశాలలో పనిచేస్తున్నటువంటి మహిళా ఉపాధ్యాయులను గురువారం నాడు అవోపా రాష్ట్ర ప్రచార కార్యదర్శి పూల శ్రీధర్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు అరుణా దేవి,అరుణ,పద్మావతి, పద్మ,కరుణశ్రీ,భాగ్యలక్ష్మి, భారతి,రాధమ్మ,జ్యోతి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పోల శ్రీధర్ విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమైతుందని, ప్రతి ఆడపిల్లకు విద్యను అందిస్తున్న ఉపాధ్యాయ వృత్తి మహిళా సాధికారత దిశకు తీసుకెళ్తుందని ,సామాజిక విద్యా ,వైద్య,వాణిజ్య రంగాలలో మహిళలు రాణించే దిశగా కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో అవొపా జిల్లా అధ్యక్షులు బిల్లకంటి రవికుమార్,యూనిట్ అధ్యక్షులుకోదండరాములు, పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి,హనుమంతు రెడ్డి,తిరుపతయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుద్ధ ఆత్మతో రంజాన్ నెలను స్వాగతించండి

- జమాఅత్ ఇస్లామీ హింద్ మణుగూరు మహిళా విభాగం ఆధ్వర్యంలో రంజాన్ స్వాగత సభ
- మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ అధ్యక్షురాలు అస్మా ఆలం కు సన్మానం




భద్రాద్రి జిల్లా/ మణుగూరు/ మార్చ్.07/ అక్షరం న్యూస్‌బీ పరిశుద్ధ ఆత్మతో రంజాన్ నెలను స్వాగతించాలని జమాఅతే ఇస్లామీ హింద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు పర్వీన్ సుల్తాన అన్నారు. మణుగూరు పట్టణ జమాఅతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షురాలు అస్మా ఆలం అధ్యక్షతన జరిగిన రంజాన్ మాసం స్వాగత సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న పర్వీన్ సుల్తాన మాట్లాడుతూ పరిశుద్ధ ఆత్మతో రంజాన్ నెలను స్వాగతించాలని, రంజాన్ నెలవంక తొంగిచూడనుంది, నెలవంక దర్శనమివ్వకముందే మీ తల్లిదండ్రులను బంధుమిత్రులను స్నేహితులను మీవల్ల జరిగిన పొరపాట్లకు క్షమించమని క్షమాపణ కోరుకోవాలని, మీ వల్ల ,కానీ వారి వల్ల కానీ ఏమైనా తప్పిదాలు జరిగితే పెద్ద మనస్సు తో మన్నించాలని, నిర్మలమైన మనస్సుతో రంజాన్ శుభాలకు ఆహ్వానం పలకాలని ఉద్బోధించారు. అనంతరం జమాఅత్ ఇస్లామీ హింద్ భద్రాద్రి జిల్లా వైస్ ప్రెసిడెంట్ షహనాజ్ మరియు మణుగూరు పట్టణ అధ్యక్షురాలు అస్మా ఆలం మాట్లాడుతూ ప్రవక్త మహనీయులు (స.అ సం) ఏ విధంగా అయితే రంజాన్ మాస స్వాగతం కోసం నడుం బిగించే వారో అలాగే ప్రతి ఒక్కరు రంజాన్ మాసం లో విధిగా రోజా ఉపవాసం పాటించాలని ,రంజాన్ మాసం లో ఉపవాసం తో పాటు నిరుపేదలకు దాన ధర్మాలను చేయడం విదిగా పాటించాలని ఉద్బోధించారు. అనంతరం రంజాన్ స్వాగత సభ మరియు మహిళా దినోత్సవం ను పురస్కరించుకుని మహిళలు పెద్ద ఎత్తున పట్టణ అధ్యక్షురాలు అస్మా ఆలం ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమీనా నయ్యర్ ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్, షహనాజ్ ,ఆరిఫా రోషిని వృద్ధాప్య ఆశ్రమం స్థాపకురాలు సఫురా, సూరయ్య బేగం ,సాజిదా షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

## మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి/మార్చి 7 (అక్షరం న్యూస్)

తెల్కపల్లి మండల కేంద్రము లోని శ్రీ శక్తి భవనం లో గురువారం మండల మహిళా సమాఖ్య అద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎం పి డి ఓ కృష్ణయ్య పాల్గొని మహిళల ను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా సాంఘిక పరంగా అభివృద్ధి మార్గంలో ఎదుగాలని ప్రతి మహిళ వారి యొక్క కుటుంబాన్ని పోషించుటలో ముఖ్యపాత్ర వహిస్తున్నారని అన్నారు స్వయం సహాయక సంఘంలో చేరిన తర్వాత ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయని ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను నేరుగా మహిళలు తెలుసుకుంటున్నారు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని సూచించారు వారి జీవనశైలి జీవనోపాధి ద్వారా మెరుగుపర్చు కుంటున్నారని ఆయన తెలిపారు . తీసుకున్న రుణాలను ప్రతినెల సక్రమంగా చెల్లించేలా చూసే బాధ్యత మీదే అని వివరించారు ఉపాధి హామీ పథకంలో ఉదయం మూడు గంటలు పనిచేసినచో తిరిగి సొంత పనులకు వెళ్ళటానికి అవకాశం ఉంటుంది కానీ అదే కూలి పనికి వెళ్తే ఎనిమిది గంటలు పని చేయించుకుంటారు కాబట్టి తక్కువ పనిగంటలు చేసి ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆలోచన మీకు రావాలని ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలి అని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆచితూచి అడుగు వేస్తున్నారు అన్ని రంగాల్లో ముందు ఉంటున్నారు . ఆడపిల్లని మగపిల్లాడని ఇద్దర్నీ సమానంగా చూడాలని మరియు వృద్ధాప్యంలో ఆడపిల్లనే మంచిగా తల్లిదండ్రులను మంచిగా చూసుకుంటుంది. అమ్మదనం అమ్మని మించిన దైవముందా అనే నానుడి కూడా ఉంటుంది కాబట్టి స్త్రీకి చాలా ప్రాముఖ్యత ఉంటుంది కాబట్టి ఈ మహిళా దినోత్సవం జరుపుకోవడం వలన వాళ్ళని మరీ మరీ గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉంది కావున మహిళా హక్కులు విధులు అన్ని తెలుసుకోవాలి ధైర్యంగా ముందుకు నడవాలి అని తెలిపారు సెల్ఫోన్ ద్వారా సైబర్ నేరస్తులను అరికట్టాలని తెలిపారు ఓటిపి ఓటిపి చెప్పండి అని ఎవరైనా అడిగినచో ఎవరికీ తెలుపవద్దని తెలిపారు ఏపీఎం నిరంజన్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా సందర్భంగా అందరూ అక్షరాస్యత యందు నిమగ్నం కావలసి ఉన్నది అందరూ చదువుకోవాలని సూచించారు . ఈకార్యక్రమంలో మండలం మహిళా సమాఖ్య కార్యదర్శి అమృత లలిత ఏపిఎం నిరంజన్ ఏపిజీవిబి బ్యాంకు మేనేజర్ శ్రావణ్ కుమార్ ఫీల్డ్ ఆఫీసర్ నరేష్ బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ రాజా ఏపివో మల్లేష్ బీసీలు సుజాత నర్సింహ నిరంజన్ సుగుణయ్య వివోఏలు అరుంధతి విజయ్ సుధా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం...

- మహిళలకు సన్మానం...



బచ్చన్నపేట/ మార్చి7/ అక్షరం న్యూస్:

బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఏపిఎం నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తహసిల్దార్ విశాలాక్షి, ఎంపీపీ నాగజ్యోతి, ఎంపీడీవో రఘురామకృష్ణ, ఏపీజీవీబీ ఫీల్డ్ ఆఫీసర్ అనూష హాజరై మాట్లాడారు... మహిళలు లేనిది సృష్టి లేదని అన్నారు. మహిళలు ఎంతో సహనంతో తమ ఇంటిని సమాజాన్ని , సన్మార్గంలో నడిపించడంలో ముందు వరుసలో ఉన్నారని అన్నారు. మహిళలను అందరూ గౌరవించాలని, మహిళా అభివృద్ధితోనే కుటుంబాలు బాగుపడుతాయని చెప్పారు. మహిళలు ఆత్మరక్షణ కోసం నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ఉత్తమ మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు తుడుం చైతన్య, సిసిలు సత్యనారాయణ, విజయలక్ష్మి, నర్సింహులు, విఓఏలు, తదితరులు పాల్గొన్నారు.



## క్యాస్పియన్ సీడ్స్ తో రైతుల ఇంట సిరుల పంట

**ఎకరాకు 45 క్వింటల దిగుబడి పైనే.**

వరంగల్ జిల్లా /దుగ్గొండి /మార్చి 07/అక్షరం న్యూస్.

దుగ్గొండి మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో మార్కెటింగ్ హెడ్ కొండేటి తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు బట్టు వీరన్న అనే రైతు చేనులో క్యాస్పియన్ సీడ్స్ వారి మొక్కజొన్న 7272 రకం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని నలుమూలల (లక్ష్మీపురం, దుగ్గొండి,గుడిమహేశ్వరం,దేశాయిపల్లి ) గ్రామాల నుంచి109 మంది రైతులు క్షేత్ర ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సేల్స్ ఆఫీసర్ అదరసాని రాజేశ్వర్ రావు పాల్గొని రైతులు నాణ్యమైన విత్తనాలు మాత్రమే వేసుకుని అధిక దిగుబడి పొందాలని సూచించారు.7272 అనే మొక్క జొన్న రకం చీడపీడలను సమర్ధవంతంగా తట్టుకుని అధిక దిగుబడి వస్తుందని సూచించారు.కాస్పియన్ సీడ్స్ మొక్కజొన్న వేసిన రైతులు ఎకరాకు 42 నుంచి 45 క్వింటాల దిగుబడి వస్తుందని కంకికీ 18 నుండి 22 వరసలు ఉన్నాయని రైతులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ స్టాప్ లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, మరియు దేవేందర్ మొదలగు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం...



ఖమ్మం/తల్లాడ మార్చి 7 (అక్షరంన్యూస్)

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల న్యాయ సేవాధికార సంస్థ, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సంయుక్తంగా మధిర సి.డి.పి.ఓ ఆఫీస్ నందు మహిళా హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మధిర జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదు అని,బాల్య వివాహాల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలు,సుకన్య సమృద్ధి యోజన పథకం ఆడపిల్లలకు భవిష్యత్తుకు భరోసా అని,కుటుంబ వ్యవస్థ గురించి సందేశం ఇచ్చారు. ఆడ,మగ పిల్లలనీ బాధ్యతగా పెంచాలని అన్నారు.హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్, చైర్మన్ డాక్టర్ బొడ్డపాటి దాసు మాట్లాడుతూ సమాజంలో అంగన్వాడీల పాత్ర కీలకమైనదని అన్నారు.రూరల్ ఎస్సై లక్ష్మి భార్గవి మాట్లాడుతు ఏదైనా సమస్యలు ఉన్నట్లైతే 100కి కాల్ చేయాలనీ తదితర విషయాలపై సందేహాలు నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోట వెంకట్, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ కన్నెపోగు వెంకటేశ్వర్లు,సిడిపిఓ శారదా శాంతి,యశోద, పి.ఎల్.వి లు సుజాత,నిస్సి హరిణి, అంగన్వాడీ సిబ్బంది,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేతనాలు అందక వెతలు....

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి వినతి పత్రం అందజేసిన రెండవ ఏఎన్ఎం లు.**



కరీంనగర్/సైదాపూర్,మార్చి07(అక్షరం న్యూస్):వేతనాలు అందక రెండవ ఏఎన్ఎం లు వెతలు పడుతున్నారు.మండలానికి చెందిన వైద్యఆరోగ్యశాఖలో విధులు నిర్వహిస్తున్న రెండవ ఏఎన్ఎంలకు గత మూడు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని,ఈఎంఐ చెల్లింపులు పిల్లల కళాశాల ఫీజులు,ఆరోగ్యరీత్యా మెడిసిన్ ఖర్చులు,రోజు వారి రవాణా ఖర్చుల విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నామని,వెంటనే డిసెంబర్2024,జనవరి,ఫిబ్రవరి 2024 మూడు నెలల వేతనాలను విడుదల చేసి ఖాతాల్లో జమ చేయాలని గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాతకి తెలంగాణ రెండవ ఏఎన్ఎం అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రెండవ ఏఎన్ఎం కరీంనగర్ జిల్లా అసోసియేషన్ బుచ్చికొండ హైమావతి, పద్మ,ఇందిర, సరోజ,లక్ష్మి,రమ,రాణి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో పగిలిన మిషన్ భగీరథ పైపులు

**-త్రాగునీటికి ప్రజల ఇక్కట్లు**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 07 అక్షరం న్యూస్:

రహదారి విస్తరణ కొరకు జరుగుతున్న పనుల్లో మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నష్టం వాటిల్లింది. మంథని పెద్దపల్లి రహదారిలో సెంటినరి కాలనీ నుండి ఆదివారం పేట వరకు రాహదారి పనుల్లో నాగేపల్లి గ్రామంలో రహదారికి అనుకుని ఉన్న మిషన్ భగీరథ పైపులైను పగిలింది. దీంతో గ్రామ ప్రజలకు నీరు అంధక తీవ్ర అవస్థలు పడుతున్నారు. పనులు నిర్వహిస్తున్న సంబంధిత గుత్తేదారుతో భగీరథ ఏఇ శృతి, ఎంపీడీవో శైలజ రాణి పరిశీలించి జరిగిన తీరును తెలుసుకొని పై అధికారులకు తెలియజేశారు. రోడ్డు విస్తరణతో రహదారి మారుతున్న, త్రాగునీటి పైపులైనులు ధ్వంసం అవుతున్న తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఎంపీలు వద్దిరాజు,నామ, మాజీ మంత్రి పువ్వాడలకు ఖమ్మంలో అపూర్వ స్వాగతం....



ఖమ్మం/తల్లాడ మార్చి 7 (అక్షరంన్యూస్)

లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తదితర ప్రముఖులకు ఖమ్మం శివార్లలో అపూర్వ స్వాగతం లభించింది. ఎంపీ రవిచంద్ర రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికై,లోకసభ సభ్యులు నాగేశ్వరరావు, మాజీ మంత్రి అజయ్ కుమార్ తదితరులతో కలిసి బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొనేందుకు హైదరాబాద్ నుంచి విచ్చేసిన సందర్భంగా ఘన స్వాగతం లభించింది.బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,వందల మంది యువత, అభిమానులు స్వాగతం చెప్పారు. ఖమ్మం శివార్లలోని కిట్స్ కాలేజీ వద్ద వందలాది కార్లు,రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర, ఆటోలు, పటాకులు కాల్చుతూ,డీజే, డప్పులు,కోలాటాలు, లంబాడీ మహిళలు నృత్యాలు చేస్తూ, కాల్వొడ్డు, మయూరి సెంటర్ లో యువత క్రేన్ తో గజమాలలు వేసి, ఎదురేగి ఘనంగా స్వాగతం, అలాగే పెవిలియన్ గ్రౌండ్ సమీపంలోని అమరవీరుల స్థూపనికి పూలు వేసి నివాళులు అర్పించారు. పలికారు.ఈ ఊరేగింపు కోదాడ క్రాస్ రోడ్డు, వరంగల్ క్రాస్ రోడ్స్, నాయుడుపేట,కాల్వొడ్డు,మయూరి సెంటర్ మీదుగా బురహాన్ పురంలోని ఎంపీ రవిచంద్ర క్యాంపు కార్యాలయానికి చేరుకుంది.ఈ సందర్భంగా ఎంపీలు రవిచంద్ర నాగేశ్వరరావు, మాజీ మంత్రి అజయ్ కుమార్ తదితర ప్రముఖులను యువత గజమాలలతో సత్కరించి ఘనంగా స్వాగతం చెప్పారు.

# రైతులకు అవగాహన పెంచి రైతు నేస్తం కార్యక్రమం..

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం/తల్లాడ మార్చి 7 (అక్షరంన్యూస్)

రైతు నేస్తం ఫౌండేషన్ ఆద్వర్యంలో రెడ్ హీల్స్ లోని సురాన ఆడిటోరియంలో జరిగినరైతు నేస్తం మిద్ధి తోట అవార్డ్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు.

పసుపు,ఉప్పు,కారం తో పాటు అన్ని రకాల ఆహార పదార్థాలు కల్తీ అవుతున్న నేపద్యంలో

ఈ కల్తీని అరికట్టేందుకు మిద్దేతోటల నిర్వహణకు మహిళామణులంత ముందుకు రావాలని

రైతు నేస్తం తుమ్మేటి రఘోత్తంరెడ్డి మిద్దేతోట పురస్కారాల" ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి పిలుపు నిచ్చారు. మిద్దేతోటలకు సంబంధించి ప్రభుత్వం రాయితీలు మరియు ప్రోత్సాహకాలను కొనసాగించే ప్రయత్నం చేస్తామని చెప్పారు. అంతేకాకుండా వారికి నిరంతరం సలహాలు , శిక్షణ ఇచ్చే అవకాశం కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రారంభించిన రైతు నేస్తం కార్యక్రమం లో మిద్దేతోటలు అంశాన్ని కూడా చేర్చి ఆరోగ్య తెలంగాణ కు కృషి చేస్తామని అన్నారు. మహిళలు అంతా మిద్దేతోటలు మీద దృష్టి పెట్టి ఇంటిల్లిపాదికి అవసరమైన కూరగాయలు, పండ్లు పండిస్తూ తోటి వారికి పంచుతూ ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా రైతు నేస్తం వేంకటేశ్వర రావు ను అభినందిస్తూ వారి రైతు సేవా కార్యక్రమాలు మరింత గా విస్తరించాలని ఆశీస్సులు అందించారు. రైతు నేస్తం పేరుతో రైతు వేదికలన్నింటిని సమన్వయపరుస్తూ, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల సహకారంతో ప్రభుత్వం రైతుల సాగు సమస్యలకు పరిష్కారం చూపించే ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించిందని మంత్రి పేర్కొన్నారు. తుమ్మేటి రఘోత్తమరెడ్డి రైతునేస్తం మిద్దెతోట పురస్కారం 2023' గ్రహీతల కె. శ్రీనివాస్, ఖమ్మం. బి. మాధవి, జొన్నాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లా బండి మల్లేశ్వరి, సంగారెడ్డ. శివరాణి, మొవ్వ, కృష్ణా జిల్లా. బాల్‌రెడ్డి, భువనగిరి. సామ్రాజ్యం, విజయవాడ. దివ్య, శంషాబాద్, శేషకుమారి, రాజమండ్రి, స్వరూప, టెర్రస్ గార్డెన్, ఉద్యానశాఖ, హైదరాబాద్. ప్రియబాంధవి, విశాఖపట్నం నరసింహారావు, చీర్యాల, సికింద్రాబాద్, విజయల/, ఒంగోలుఎం. ప్రేమ్‌రాయ్, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్. శ్రీదేవి, విజయవా. రాజ్‌వర్ధన్, శంషీగూడ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా షేక్ కైసరీ బేగం, ఖమ్మంఎం. ఐశ్వర్య, గాజువాక, విశాఖపట్నం. డి. లక్ష్మి రెడ్డి, కావలి అప్పారావు, అమీర్‌పేట్, హైదరాబాద్. జి. మంజుల, నెల్లూరు ఇమ్మడిశెట్టి ప్రభాకర్‌రావు, వాణి, గుంటూరు,కె. ఎలిజబెత్, నాగారం, హైదరాబాద్ మలిశెట్టి శ్రీదేవి, కాకినాడ కార్యక్రమంల కాంగ్రెస్ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు ఎం. కోదండరెడ్డి, రైతు నేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వేంకటేశ్వరరావు, ఆత్మీయ అతిథిగా ప్రముఖ మిద్దెతోట నిపుణులు తుమ్మేటి రఘోత్తమరెడ్డి, పిన్నక పద్మ పాల్గొన్నారు.

# 2 రోజుల పాటు జిల్లాలో మెగా జాబ్ మేళా నిర్వహణ

- **జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్**
- **మార్చి 9న పెద్దపల్లి, రామగుండంలో జాబ్ మేళా**
- **మార్చి 10న మంథనిలో జాబ్ మేళా నిర్వహణ**




పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -07 అక్షరం న్యూస్

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లాలో రెండు రోజుల పాటు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి సూచనల మేరకు పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళాలు నిర్వహించడం జరుగు తుందని అన్నారు. హైదరాబాదులోని డిసిఎస్, స్టాఫింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని, 65 కు పైగా ప్రైవేట్ కంపెనీల నుంచి హెచ్.ఆర్ లు జాబ్ మేళాలో పాల్గొని అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.

18 నుంచి 35 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను వినియోగించుకోవాలని, 0 నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అర్హత ఉన్న అనేక జాబుల ఎంపిక జాబ్ మేళాలలో జరుగుతుందని, దాదాపు 5వేలకు పైగా ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు.

మార్చి 9న ఉదయం 10 గంటల నుంచి పెద్దపల్లిలోని నందన గార్డెన్స్ లో, రామగుండంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో, మార్చి10న ఉదయం 10 గంటల నుంచి మంథనిలోని నృసింహ శివ కిరణ్ గార్డెన్స్ లో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఆసక్తి గల అభ్యర్థులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఇతర వివరాల కోసం పెద్దపల్లి కి చెందిన నిరుద్యోగులు 8148141515, 6300610339, రామగుండం కి చెందిన నిరుద్యోగులు 8886711991, 7288921431, మంథనికి చెందిన నిరుద్యోగులు 9030047303, 9642333668 ఫోన్ నెంబర్ ల నందు సంప్రదించాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ ఆ ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థినిల ఆరోగ్యం పై అవగాహన



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/మార్చి 7 (అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండల దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో ఈరోజు పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిల ఆరోగ్యం మరియు పరిశుభ్రత అనే అంశాలు హ్యాండ్ వాష్,శరీర పరిశుభ్రత,రుతుక్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,సమతుల ఆహారం,సేఫ్ అండ్ అన్ సేఫ్ టచ్,రోడ్ సేఫ్టీ వంటి అనేక విషయాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కృష్ణకుమారి.ఎంపీహెచ్ఏ మరియు అంగన్వాడి టీచర్స్ మమత,రేణుక,పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బొంది రమేష్ మరియు ఉపాధ్యాయిని.ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణం...

**భక్తుల సౌర్యార్థం ఏర్పాట్లు పూర్తి**



బచ్చన్నపేట/మార్చి 7/అక్షరం న్యూస్:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని సిద్ధుల గుట్టలో శివరాత్రి పర్వదిన సందర్భంగా శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో చిందం వంశీ, ఆలయ చైర్మన్ గాలి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తి చేశారు. గురువారం ఉదయం మహాన్యాసపూర్వక ఏకాదశరుద్రాభిషేకం, బిల్వార్చన, మంగళ హారతి, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణ, రుద్ర హోమ పూజలు ఆలయ ప్రధాన అర్చకులు ఓం నమః శివాయ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మహాశివుడు, సదాశివుడు, ఆలయ సిబ్బంది చల్ల రాజేందర్ రెడ్డి, మధు, లక్ష్మి కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్కపల్లి భూ నిర్వాసితులకు ఇంటి నివాస స్థల పట్టాల పంపిణీ

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 7/అక్షరం న్యూస్:



సింగరేణి రామగుండం-3 ఏరియాలోని ఓ.సి. పి-2 ఉపరితల గని విస్తరణలో భాగంగా సమీప గ్రామం అక్కపల్లిలో చేపట్టిన భూ సేకరణకు సంబంధించి భూములు,ఇల్లు కోల్పోయిన భూ నిర్వాసితులకు బిట్టుపల్లి గ్రామ శివారు లో గురువారం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రములో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్, గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,కమ్యూనిటీ హాల్,ప్రాథమిక పాఠశాల,రోడ్లు,డ్రైనేజీలు,ధోబి గాడ్స్,పోచమ్మ గుడి, అంగన్వాడి పాఠశాలలను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, ఎలక్ట్రానిక్స్,కమ్యూనికేషన్స్,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వర్చువల్ విధానంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అక్కెపల్లి గ్రామానికి చెందిన కొంత మంది భూ నిర్వాసితులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మరియు భారతదేశ విద్యుత్ అవసరాల దృష్ట్యా విద్యుత్ ఉత్పత్తి కోసం కావలసిన బొగ్గు వెలికితీత కోసం సింగరేణి సంస్థ చేపట్టిన భూ సేకరణకు తమ భూములు ఇచ్చి సహకరించిన అక్కెపల్లి, రచ్చపల్లి గ్రామ భూనిర్వాసితులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సింగరేణి సంస్థ యాజమాన్యం భూ నిర్వాసితులకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పించాలని,వారికి ఎలాంటి ఇబ్బంది కాకుండా చూడాలని అన్నారు.

తదనంతరం రామగుండం-3 ఏరియాలోని రామగిరి సి.ఎన్.సి.ఓ.ఏ నందు మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి వి.హనుమ నాయక్ మిగితా భూనిర్వాసితులకు భూ పట్టాల పంపిణీ చేశారు.సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు టి.జీవన్ రెడ్డి, డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్) ఎన్.వి.కే.శ్రీనివాస్, జీ.ఎం.(ఎస్టేట్స్) ఎస్.డి.ఎన్.సుభాని, రామగుండం-3 ఏరియా లో ఏర్పాటు చేసిన కార్ర్యమంలో అర్జీ-3 జీ.ఎం ఎన్.సుధాకర రావు,ఏ.పి.ఏ. జీ.ఎం కే.వెంకటేశ్వర్లు, అర్జీ-2 జీ.ఎం.ఎల్.వి.సూర్య నారాయణ, మంథని ఎం.పి.పి. కే.శంకర్,కార్మిక సంఘాల నాయకులు ఎం.అర్.సి.రెడ్డి, కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకట రమణ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సాయి మందిర వార్షికోత్సవం



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/మార్చి 7(అక్షర న్యూస్)
గంభీరావుపేట మండలం నాగంపెట గ్రామంలో శ్రీ భక్త మార్కండేయ,షిరిడీ సాయిబాబా మందిర వార్షికోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు.బ్రహ్మ శ్రీ రచర్ల రవిచంద్ర శర్మ, మోహణనంద నామంకితులు అధ్వర్యంలో రాజేశ్వర శర్మ, పురోహితుల.అభిషేకం,స్వస్తి వచనం, అగ్ని ప్రతిష్ట,నవ చండీయాగం.శివ కళ్యాణం,ఆశీర్వచనం,వంటి కార్యక్రమాలు నిర్వహించారు.శివ కళ్యాణం లోక లోక సంరక్షణార్థం భక్తుల కోరికలు ఆయురారోగ్యాలు,ఐశపర్య కోరికలు నెరవేర్చుటకు గాను గ్రామంలో శతరుద్ర సహిత నవ చండీ మహాయాగం నిర్వహించారు.ముఖ్య అతిథిగా షిరిడి సాయి విగ్రహ దాత కొండూరీ గాంధీ పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించరు,అనంతరం ఆలయ కమిటీ గాంధీ కి శాలువాతో సన్మానించారు.ఈ కరెక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దన వస్తు రూపంలో సహాయ సహకారాలు అందించారు.ఇట్టి దైవ కార్యక్రమంలో పురోహితులు రాచర్ల రాజేశ్వర శర్మ ,రాచర్ల ముత్యుంజయ,మురళి చారి,గ్రామ ప్రజలు,గ్రామ కమిటీ,భక్త బృందం, మహిళలు పాల్గొన్నారు

## రాజీవ్ రహదారి సర్వీస్ రోడ్డు కి అడ్డుగా ఉన్న హోర్డింగుల తొలగింపు





గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ మార్చి 7/అక్షరం న్యూస్:
మునిసిపల్ కార్యాలయం టి జంక్షన్ వద్ద రాజీవ్ రహదారి సర్వీస్ రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న హోర్డింగ్ లను రామగుండం నగర పాలక సంస్థ ఎ సి పి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బంది గురువారం తొలగించారు. ఇట్టి పనులను పరిశీలించిన అనంతరం మునిసిపల్ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులకు ఆటంకంగా ఉన్న వాటిని దశలవారీగా తొలగించడం జరుగుతుందని తెలిపారు.

## సిద్దులగుట్టలో ప్రత్యేక పూజలు చేసిన కొమ్మూరి...

- స్వాగతం పలికిన అర్చక బృందం...
- ఆలయ అభివృద్ధికి కృషి...
- జెక్న డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి...



బచ్చన్నపేట/మార్చి7/అక్షరం న్యూస్:
మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా సిద్దుల గుట్టలో డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి...ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చక బృందం ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలవాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ... అనే అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తానన్నారు. నూతనంగా నియమించిన ఉత్సవ కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్చక బృందం మహాశివుడు, సదాశివుడు, . చల్ల రాజేందర్రెడ్డి, మధు, లక్ష్మీ కాంత్ రెడ్డి , పలు గ్రామాల ప్రజలు , జిల్లా మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి రాందాస్ అతువాలే ని కలిసిన శ్రీనివాస్ గోమాస



జ్యోతి నగర్ మార్చ్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రివర్యులు రాందాస్ అతువాలే ని కలిసి మన నేతకాని కుల సర్టిఫికెట్ గురించి మాట్లాడడం జరిగిందనీ. శ్రీనివాస్ గోమాసే తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలలో నేతకాని అనే కులం ఉంటుంది. తెలంగాణ రాష్ట్రం నూతనంగా ఏర్పడిన సందర్భంగా ఎస్సీ కులాల్లో ఉన్నటువంటి నేతకాని కులాన్ని తొలగించడం జరిగిందని, ఆనాటి కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రివర్యులు తావర్ చంద్ గెహ్లాట్ ని కలిసి మా నేతకాని కులం అనేది తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్ కులాలలో ఒకటని దాన్ని తీసివేయడం జరిగిందని,లినేతకానిలి కి బదులుగా లినేతానిలి అనే కుల సర్టిఫికెట్ ఇస్తున్నారని వారికి వివరించగా వారు స్పందించి సవరణ చేయాలని సూచించగా అప్పటినుంచి లినేత్కనిలి కులం సర్టిఫికెట్ వస్తుందని తెలిపారు. వాస్తవానికి లినేతకానిలి రావాలిదాన్ని మీరు పార్లమెంటులో సవరణ చేసి గెజిట్ ఇవ్వాలని కోరిన లిఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ గోమాస శ్రీనివాస్ వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# గంగారం మండలంలో ఎంఈఓ తనిఖీ ఎక్కడ....?

- నియమాలకు ఆమడ దూరంలో విద్యావ్యవస్థ...?
- గంగారం మండలంలో విద్యా వ్యవస్థను పట్టించుకోని అధికారులు...?
- కొన్ని ప్రభుత్వ పాఠశాలలో సమయపాలన లేకుండా కొంతమంది ఉపాధ్యాయులు వారికి ఇష్టం వచ్చినట్లు వెళ్లడం, రావడం....?
- అభం శుభం తెలియని గిరిజన, గిరిజనేతర పిల్లలకు అంధకారంగా అందుతున్న విద్య...
- పత్రికలలో ఎన్నిసార్లు వార్తలు వచ్చిన స్పందించని అధికారులు...

మహబూబాబాద్ జిల్లా గంగారం మార్చి 7(అక్షరం న్యూస్)




గంగారం మండలంలో విద్యావ్యవస్థకు తనిఖీ లేకుండా పోయిందని సమాచారం. మండలంలో అప్పుడప్పుడు మండల విద్యాశాఖ అధికారి మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందా లేదా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని పర్యవేక్షణ చేయాల్సి ఉంది. కానీ గంగారం మండలంలో అది మాత్రం కనబడటం లేదని కొంతమంది వాదన ఎందుకనగా ఈ మధ్యనే చూసుకుంటే పలు మార్లు పలు పత్రికలలో, మీడియా ఛానల్ లలో ఎన్నో ఏజెన్సీ ప్రాంతంలో కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడం లేదని ఎన్నో వార్తలు వచ్చాయి. పాఠశాలకు వెళ్లే ముందు తొందరగా వెళ్లడం తిరిగి ఇంటికి వచ్చేటప్పుడు తొందరగా రావడం అని ఎంతోమంది పత్రిక విలేకరులు వారి వారి పత్రికలలో ప్రచురణ చేశారు. అయినా కూడా అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేకుండా పోయింది. ఏజెన్సీ ప్రాంతంలో కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయపాల పాటించట్లేదని సమాచారం. ఇలా చేస్తే మరి ఆ పాఠశాలలో చదివే విద్యార్థులు చదువులు బాగా చదివి ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు దీటుగా ర్యాంకులు సాధించేది ఎప్పుడు.., వారికి నాణ్యమైన విద్య అందేది ఎప్పుడు అనేది ప్రశ్నార్ధకంగా మారింది. కొంతమంది ఉపాధ్యాయులు అయితే వారికి పని ఉన్నప్పుడల్లా పాఠశాల సమయం మధ్యలోనే ఎలా పడితే అలా బయటికి రావడం వెళ్లడం జరుగుతుందని కూడా వార్తలు వినపడుతున్నాయి. మరి వీటన్నిటికీ పరిష్కారం ఎలా ...అధికారి తనిఖీ ఎప్పుడు చేసేది.. దీనిపై స్థానిక అధికారులు కాకపోయినా జిల్లాలో ఉన్నటువంటి విద్య శాఖ అధికారులైన లేకపోతే జిల్లా కలెక్టర్ అయిన స్పందించి వెంటనే గంగారం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న పాఠశాలలో తనిఖీలు చేయాలనీ మండలంలోని మేధావులు కోరుతున్నారు.

# సిద్ధుల గుట్ట ఉత్సవ కమిటీ చైర్మన్‌గా గాలి కృష్ణ...





- శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు..

బచ్చన్నపేట/మార్చి7/అక్షరం న్యూస్:
బచ్చన్నపేట మండలం లోని సిద్దులగుట్ట ఉత్సవ కమిటీ చైర్మన్ గా గాలి కృష్ణను నియమించినట్లు దేవాదాయ శాఖ నుండి ఉత్తర్వులు చేశారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం ఆయనను నియమించినట్లు పేర్కొన్నారు. డైరెక్టర్ లుగా జి. హరనాథ్, అలెటి సిద్దిరాములు, ఆరేళ్ళ భాస్కర్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఈర్ల శివరాములు, వల్లల సత్యం, జంగిటి కల్యాణి - నరేష్, సానికే రాజు, నుకల భూపాల్ రెడ్డి, బైరగొని కనకయ్య లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమను నియమించినందుకు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 6 నుండి 9 వరకు శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు. పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... కమిటీ సభ్యులు అందరూ ఐక్యమత్యంతో పని చేస్తూ ఆలయ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలను జనానికి తెలిసేలా ప్రచారం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చిందం వంశీ, ప్రధాన పూజారి ఓం నమశ్శివాయ, కొమురవెల్లి ఆలయ చైర్మన్ పి లక్ష్మారెడ్డి, మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, నాయకులు గంగ బుచ్చిరెడ్డి, మాస పేట రవీందర్ రెడ్డి, బండ కింది హరిబాబు, జంగిటి నరేష్, దిడ్డిగా రమేష్, వేముల వెంకటేష్ గౌడ్, ఆలింపూర్ ఎంపీటీసీ ఎండి మసూద్, జిల్లెల్ల దయాకర్ రెడ్డి, నూకల బాల్రెడ్డి, మల్లం శ్రీను, కర్రే నరేష్, బంగారం క్రాంతి కుమార్ , దండుగుల లక్ష్మయ్య, అర్చక బృందం మహాశివుడు, సదాశివుడు, సిబ్బంది చల్ల రాజేందర్రెడ్డి, మధు, లక్ష్మీ కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి కొరకు ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇచ్చిన కట్టెకోల లక్ష్మణ్

- చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి వినతిపత్రం అందించిన
- కాంగ్రెస్ నాయకుడు కట్టెకోల లక్ష్మణ్



చొప్పదండి/ కరీంనగర్,మార్చి 07( అక్షరం న్యూస్ )
కరీంనగర్ జిల్లా చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి కాంగ్రెస్ నాయకుడు కట్టెకోల లక్ష్మణ్ వినతిపత్రం అందించారు. తను సీనియర్ నాయకుడినని, తెరాస ప్రభుత్వం లో ప్రజా సమస్యలు మీద వినూత్నమైన పోరాటాలు చేశానని , అలాగే 2019 లో చొప్పదండి మండలం లో 11 ఎంపీటీసీ లకు గాను కాంగ్రెస్ పార్టీ నుండి ఒకే ఒక్క ఎంపీటీసీ గా తన భార్యని కాట్నపెల్లి గెలిపించుకున్నానని లక్ష్మణ్ అన్నారు. కావున మార్కెట్ చైర్మన్ పదవి ఎంపికలో నాకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే ని కోరారు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అవకాశం నాకు ఇవ్వాలని కోరుతూ చొప్పదండి ఎమ్మెల్యే ని కోరుకుంటున్నానని లక్ష్మణ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి నేను చేసిన సేవలను గుర్తించి చొప్పదండి వ్యవసాయం మార్కెట్ చైర్మన్ పదవి నాకు ఇవ్వాలని ఎమ్మెల్యే ని కోరారు.

# నేడు బాల బాలికల జిల్లాస్థాయి బేస్ బాల్ బాల బాలికల ఎంపిక పోటీలు



**జ్యోతి నగర్ మార్చ్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బాలబాలికల బేస్ బాల్ ఎంపిక పోటీలు శుక్రవారం 9 గంటలకు గోదావరిఖని ప్రభుత్వ పీజీ అండ్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్టు ప్రధాన కార్యదర్శి భాషాబోయిన వాసు తెలిపారు ఆసక్తిగల క్రీడాకారులు 01-04-2006 %శీ% 31-03-2009 జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు పూర్తి వివరాలకు 8919885111 లో సంప్రదించాలని వాసు పేర్కొన్నారు

# బఫర్ జోన్ అక్రమ నిర్మాణాలపై కలెక్టర్ కన్నెర్ర

## బఫర్ జోన్‌లో కూల్చివేతలు చేపట్టిన అధికారులు





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 7/ అక్షరం న్యూస్ : బఫర్ జోన్ లో నిర్మాణాలపై కఠినంగా వ్యవహరిస్తామని గండిపేట్ మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్రమంగా చేపట్టే నిర్మాణాలపై చర్యలు తప్పవన్నారు. లేక్ వ్యూ విలాస్ పేరుతో పేరుతో బఫర్ జోన్లో నిర్మాణాలు ఆ నిర్మాణాలను గురువారం ఉదయం నుంచి కలెక్టర్ శశాంక ఆదేశాల మేరకు కూల్చివేతలను ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ విక్రమ్ రెడ్డి, ఆర్ఐ సురేష్ గండిపేట్ మండలం నెక్నాంపూర్ పెద్ద చెరువు బఫర్ జోన్ లో పోలీసుల బందోబస్తు నడుమ కూల్చివేతలు కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బఫర్ జోన్ లో నిర్మాణాలపై కలెక్టర్ శశాంక్ సీరియస్ అయ్యారన్నారు. బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన నిర్మాణదారులకు హెచ్చరించారు.

### నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్న ఇరిగేషన్ అధికారులు...

బఫర్ జోన్ లో నిర్మాణాలు చేపడుతుంటే ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఇరిగేషన్ డీఈ నరేందర్‌ను ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా స్పందించారు. నేను చెప్పేది ఏం లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి తప్పించుకున్నారు. ఇరిగేషన్ అధికారి అయ్యుండి బఫర్ జోన్ లో నిర్మాణాలు చేస్తుంటే అడ్డుకోవాల్సిన అధికారి ఇలా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం పై స్థానికులు ఇరిగేషన్ అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

బిఆర్ఎస్ నేతల పనేనంటున్న స్థానికులు...

గత పది సంవత్సరాలుగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలను బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం నెక్నాంపూర్ లోని పెద్ద చెరువు సర్వే నెంబరు 53 లోని నిర్మాణాలను పూర్తిగా అధికారులు నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఈ అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించి ఇబ్రహీం చెరువు పరిరక్షణ కాపాడాలని కలెక్టర్ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. గతంలో ఉన్న అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ తతంగం జరిగిందని స్థానికులు తెలుపున్నారు. గత ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంతో చూసి చూడనట్లు వదిలేయడం కారణంగానే గత అధికార ప్రభుత్వ బిఆర్ఎస్ నేత బఫర్ జోన్ నిర్మాణాలు జరిగాయని అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్.టీ.శ్రీనివాసరావు.**



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 7/అక్షరం న్యూస్:

పురుషులతో దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకొని శుక్రవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యం లో కోర్ట్ సిబ్బంది కి నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. పెరుగుతున్న పోటీ ప్రపంచం లో మహిళా ఉద్యోగులు తమ తమ విధులను పురుషులకు దీటుగా నిర్వర్తించాలన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఇక్కడ గోదావరిఖని మున్సిఫ్ మేజిస్ట్రేట్ లు వెంకటేష్ దుర్వ,దుర్గం గణేష్ కోర్ట్ సిబ్బంది ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగించుకోవాలి : కౌన్సిలర్ జీ.శివారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 7/ అక్షరం న్యూస్ : సీఎం రిలీఫ్ ఫండ్‌లు పేదలకు వరమని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ జీ.శివారెడ్డి అన్నారు. అర్హులైన వారికి సీఎం సహాయ నిధిని చేరువ చేసేందుకు చొరవ చూపడం జరుగుతుందని వివరించారు. కోకాపేట్ గ్రామానికి చెందిన మంగళ కృష్ణకి సీఎం సహాయనిధి కింద వచ్చిన రూ.52 వేల చెక్కును కౌన్సిలర్ జీ.శివారెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. పేదలు సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ మేరకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సిబిఐటి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 7/ అక్షరం న్యూస్ : గండిపేట సిబిఐటిలో మహిళా అభివృద్ధి సెల్, ఎన్ఎస్ఎస్ యూనిట్, చైతన్య సురక్ష సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఇద్దరు విశిష్ట ముఖ్య అతిధులు, ప్రముఖ పిల్లల మరియు కౌమార మనస్తత్వవేత్త డాక్టర్ గీతా చల్లా, ఎఫ్ఐఓ ల్యాబ్స్ ప్రెసిడెంట్ సిఈఓ సునయన పులసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కేవలం మహిళలకు మాత్రమే కాదన్నారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందడానికి అవకాశం ఉన్న ప్రపంచాన్ని మనం సృష్టించగలమన్నారు. మహిళల్లో స్వీయ మెరుగుదల, వ్యవస్థాపక మనస్తత్వం యొక్క ప్రాముఖ్యతపై సునయన ఉద్ఘాటించారు. మహిళల ఆర్థికపరమైన అవగాహన మరియు ఆర్థిక వృద్ధి ప్రాముఖ్యతపై కూడా ఆమె వివరంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గీతా చల్లా, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు, ప్రొఫెసర్ రాధికా, ప్రొఫెసర్ కృష్ణవేణి, ప్రొఫెసర్ వై రామ దేవి, డాక్టర్ నాగ ప్రపూర్ణ, డాక్టర్ రాజేశ్వరి మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి మాజీ పరకాల ఎమ్మెల్యే. చల్లా ధర్మారెడ్డి

- స్వార్థరాజకీయాల కోసం పార్టీ నుంచి వెళ్లినవారితో నష్టమేమీలేదు.
- పార్టీ శ్రేణులు అధైర్యపడొద్దు..ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకుని చూసుకుంటాం..
- బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులను బెదిరింపులకు గురిచేస్తూ..పార్టీ మారాలని బలవంతపు చర్యలు మానుకోవాలి.



హన్మకొండ జిల్లా /నక్కలగుట్ట /అక్షరం న్యూస్ :కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బి.ఆర్.ఎస్.పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండలోని తన నివాసంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని, స్వార్థరాజకీయాల కోసం పార్టీ నుంచి వెళ్లినవారితో నష్టమేమీ లేదన్నారు. పార్టీ నుంచి ఎందుకు వెళ్లామా అని.. వారు కూడా తమ తప్పును గుర్తించే రోజు దగ్గరలోనే ఉందన్నారు.పార్టీ శ్రేణులు అధైర్యపడవద్దని,పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని అన్నాడు.బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులను,కార్యకర్తలను బెదిరింపులకు పాల్పడుతూ..పార్టీ మారాలని చేస్తున్న బలవంతపు చర్యలు మానుకోవాలని హెచ్చరించాడు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు సాధ్యంకాని హామీలు ఇచ్చి అబద్దాల పునాదులపై అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నాడు.

# పాత కక్షల నేపథ్యంలో వ్యక్తి హత్య

**నిందితులను రిమాండ్‌కు తరలించిన పోలీసులు**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 7/ అక్షరం న్యూస్ : అత్తాపూర్ లో జరిగిన పెయింటర్ ఫయూమ్ హత్య కేసును రాజేంద్రనగర్ పోలీసులు ఛేదించారు. రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాజేంద్రనగర్ డిసిపి సి.ఎచ్ శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు పాత కక్షల నేపథ్యంలో మొహమ్మద్ పెయింటర్ ఫహీమ్ ను ఎలాగైనా హత్య చేయాలన్న భావించిన యాసీన్ ఇన్‌స్టాగ్రామ్ లో నేహాఖాన్ అనే పేరుతో ఫేక్ ఐడి తయారు చేశారు. గత కొన్ని రోజులుగా, పెయింటర్ ఫహీమ్ తో చాటింగ్ చేసి, మట్లాడుదామని పిలిచి తన స్నేహితులతో కలిసి కత్తి తో కిరాతకంగా హాత్య చేశాడు. హత్యకు గురైన పెయింటర్ ఫహీమ్ కు యాసిన్ ఫోన్ చేసి పిలిచాడు. యాసిన్‌తో పాటు అతనికి మద్దతు చేసిన ఒబైది ఖురేషి, అబ్దుల్ మినాజ్, మొహమ్మద్ కయ్యుం, మొహమ్మద్ ఫహీమ్ అనే మరో నలుగురు నిందితులను పోలీసులు పట్టుకున్నారు. గతం లో జరిగిన గొడవ ను మనస్సు లో పెట్టుకొని ఫహీమ్ ను హత్య చేయాల్సి వచ్చిందనీ హంతకుడు అంగీకరించాడు. నిందితుల వద్ద నుంచి 5 సెల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాల తో పాటు ఒక కత్తి ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కి తరలించారు.

# గణపతి హెూమంతో ప్రారంభమైన మహాశివరాత్రి వేడుకలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 7/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం రాంబాగ్ లోని చారిత్రక చిన్న అనంతగిరి శివాలయంలో శివరాత్రి ఉత్సవాలు కొలహలంగా ప్రారంభమయ్యాయి. మహా శివరాత్రి మహెూత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా హైదర్ గూడ ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో పటిష్టమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇందులో భాగంగా గురువారం గణపతి హెూమం, సుప్రభాత సేవా కార్యక్రమాలు, దేవత విగ్రహాలకు అభిషేకం తో పాటు ప్రణవభక్త సమాజం పతాక ఆవిష్కరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మొంద్ర నరసింహ, ఉపాధ్యక్షుడు బర్ల మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, కార్యదర్శి కొండమీది హరినాథ్, కోశాధికారి ఎస్ బి హరినాథ్, ప్రధాన సలహా దారు నారగూడెం మల్లారెడ్డి, సలహాదారులు కోలన్ సుభాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వరరావు, మొంద్రా కొమరయ్య తదితరులు పాల్గొన్నారు. చిన్న అనంతగిరి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు శుక్రవారం తెల్లవారుజాము మొదలవుతాయని ప్రధాన సలహాదారు ఎన్ మల్లారెడ్డి వెల్లడించారు. ఉదయం 6 గంటల నుంచి భక్తులకు శివుడి దర్శనాలు ఉంటాయని, కాశీ లింగాలకు అభిషేకాలు చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. రాత్రి శివపార్వతుల కళ్యాణంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలు ఉంటాయని తెలిపారు. శనివారం నాడు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం ఉంటుందన్నారు.

# అంతరించిపోతున్న కళకు జీవం పోస్తున్న మల్లాపూర్ గ్రామ కళాకారులు

**కార్యక్రమాన్ని వీక్షించడానికి వచ్చిన కళాభిమానులు**

**జన నీరాజనాలు అందుకున్న కళాకారులు**



కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 07 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామంలో గురువారం హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో,ప్రదర్శించబడుతున్న శ్రీ శ్రీ శ్రీ సంపూర్ణ చిరుతల రామాయణ నాటక ప్రదర్శన గ్రామ ప్రజల తో పాటు చుట్టూ గ్రామాల ప్రేక్షకులను నాటక ప్రదర్శన అలరింప చేస్తుంది. ఈ నాటకం రెండు రోజులపాటు ఉంటుందని శివరామకృష్ణ భజన మండలి వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి మరియు మండలాల నుండి సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన కళాకారులు కళాభిమానులతో మైదానం కిక్కిరిసిపోయింది చిరుతల రామాయణ వివిధ ఘట్టాలను ప్రదర్శించిన కళాకారుల కళా నైపుణ్యాలను ప్రేక్షకులు ఎంతో ప్రశంసించారు.

## మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు





**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 7, అక్షరం న్యూస్:** మహిళలు అన్నీ రంగాలలో రాణించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. గురువారం పట్టణం లోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో రాణించేలా ఉన్నారని, అందుకు అనుగుణంగా ముందుకు రావాలని,పిలుపునిచ్చారు. అనంతరం మహిళలకు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కిట్టి పార్టీ,లో పాల్గొని ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ప్రోత్సహక బహుమతులు కూడ అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ మమత, ఇంచార్జ్ రాధిక, పిపిటి ఇంచార్జ్, మానస లతోపాటు మహిళలు ఉపాధ్యాయినీలు, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ..



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 7/అక్షరం న్యూస్:** పెద్దపెల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ తండ్రి ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని గురువారం పరామర్శించి సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్, మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు,దుర్గం చిన్నయ్య పరామర్శించి వారి కుటుంబానికి సానుభూతి తెలియజేసినారు.

## మహిళలు సామాజికంగా,ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో రాణించాలి

- మహిళా మణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చైర్ పర్సన్: కాపు సీతా లక్ష్మి



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.07/ అక్షరం న్యూస్:** మహిళలు సామాజికంగా,ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో రాణించాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పేర్కొన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళమణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళల అభివృద్ధికి విద్య ప్రధానమైందని, విద్యావంతురాలు అయి అన్ని రంగాల్లో తన శక్తి సామర్థ్యాలు నిరూపించుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని ,సంక్షేమ కార్యక్రమాలన్నీ మహిళా పేరుమీదనే మంజూరు చేస్తున్నారని ,పనిచేసే మహిళలు సమాజానికి రోల్ మోడల్స్ అని వారన్నారు. మహిళలపై ఎటువంటి దాడులు జరగకుండా ఉండేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని ,మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలంటే విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లిదండ్రులు ఇంట్లో పిల్లల పట్ల స్నేహపూర్వక వాతావరణం కలిగి ఉండేలా చూడాలన్నారు.


## ప్రయివేటు ఆసుపత్రులు క్లినికల్ యాక్ట్ నిబంధనలు పాటించాలి



- నూతన ఎ.ఆర్.టి సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎం.హెచ్.ఓ డా.శిరీష

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చ్.07/ అక్షరం న్యూస్:** కొత్తగూడెం లో నూతనంగా నిర్మించిన ఏ.ఆర్.టి సెంటర్ లెవల్ .1, లెవల్.2 మరియు గణేష్ టెంపుల్ ఏరియాలోని పలు ప్రయివేటు ఆసుపత్రులను డిఎం. హెచ్. ఓ డా.జెవి ఎల్ శిరీష ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా డిఎం హెచ్.ఓ డాక్టర్. శిరీష మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 2010 నిబంధనల మేరకు ప్రయివేటు ఆసుపత్రుల పని తీరు ఉండాలని, విదేశాల్లో చదువులు పూర్తి చేసి ఇక్కడ ఆసుపత్రులు నిర్వహిస్తున్న వైద్యులు ఎంబిబిఎస్ లు గానే పరిగణించబడతారని, వారు డాక్టర్ కు ముందు యం.డి అని తమ విధులను నిర్వహించ కూడదని హెచ్చరించారు. అలాగే గుండె సంబంధిత 2డి ఈకో టెస్టులు కేవలం గుండె సంబంధిత వైద్యులే చేయాలని ,ఇతరులకు 2డి ఈకో చేసే అర్హత లేదని పేర్కొన్నారు. అలాగే ఆయుష్ ,ఫిజియో దేరపి, నేచర్ క్యూర్ నిర్వాహకులు క్లినికల్ యాక్ట్ ప్రకారం అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం. హెచ్. ఓ డా.సుకృత ,డిప్యూటీ డెమో ఫైజ్ మోహిఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం మండలం/మార్చి07/ అక్షరం న్యూస్:** మండల పరిధిలో అయిజ మున్సిపాలిటీ నుంచి వెళ్లిన మినీ లారీకి గురువారం తెల్లవారుజామున గుంటూరు జిల్లాలో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంతో అయిజ లో విషాదఛాయలు అలుముకున్నాయి. మున్సిపాలిటికి చెందిన సిల్వర్ గోపాల్ తన వ్యవసాయ మిర్చీని విక్రయించేందుకు గాను బుధవారం రాత్రి మినీ లారితో గుంటూరుకు బయలుదేరారు. గురువారం తెల్లవారుజామున నరసరావుపేట సమీపంలో మిర్చీ లోడుతో వెళ్తున్న లారీ యాక్సిడెంట్ కాగా డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. లారీలో ఉన్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు వారు తెలిపారు.

# ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

-కలెక్టర్ కార్యాలయం ముందు కబ్జాలు,చోద్యం చూస్తున్న అదికారులు..
-బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జ్ యెర్రా కామేష్...



**భద్రాద్రి కొత్తగూడెం/పాల్వంచ/మార్చి 7/అక్షరం న్యూస్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి నిర్మాణాలు చేపడుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న బడా బాబులు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడిన అదికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నరని ఆరోపించారు. సర్వే నెంబర్ 444/1 అనేది పూర్తిగా ప్రభుత్వ భూమి అని అందులో నిర్మాణాలు చేపడుతున్నా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు? పాల్వంచలో ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు అన్యక్రాంతం అవుతున్నాయని వాటిని కొంతమంది బడా బాబులు తప్పుడు ధ్రువ పత్రాలతో అక్రమించుకుంటున్నారని, నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్ లు చేసి కోట్ల రూపాయలు దండు కుంటున్నారని ఆరోపించారు.తక్షణమే అదికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించి, ఆక్రమణ దారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సాయి,వంగా రవిశంకర్,సందెల సందీప్,తాటిపాముల హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే విజ్జన



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 07(అక్షరం న్యూస్ ):** ఓదెల మండలంలోని లంబడి తండా నాముసానిపల్లి అబిడిపల్లి భీమరపల్లి జీలకుంట గుంపుల గూడెం చానకొండ మడక గ్రామాలలో దాదాపు మొత్తం కలిసి ఎం జి ఎన్నారై ఈజీఎస్ నిధులతో 60 లక్షల తో అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడం కోసం కాంగ్రెస్ పార్టీ అన్ని చర్యలు తీసుకుంటుందని ఏ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని గుర్తించి దానికి సంబంధించిన కార్యాచరణ చేసి అభివృద్ధి కార్యక్రమంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చే బాధ్యత మాపై ఉందని తప్పకుండా వాటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తామని మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం అదేవిధంగా 500 కి గ్యాస్. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల కరెంటు ఫ్రీ గృహలక్ష్మి ఇందిరమ్మ ఇండ్ల కింద ప్రతి పేదవాడికి ఇల్లు కట్టుకున్నడానికి 5 లక్షల రూపాయలు ఇచ్చే విధంగా ముందుకెళుతున్నామని అదేవిధంగా మహిళలకు అభయాసం ఇంకా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వమే ఇస్తుందని సామాన్యుల కండల్లో చిరునవ్వులు చూడడమే మా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుక దేవి మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి తాసిల్దార్ బి యాకన్న డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్ గిరిధవరి బి రాజేందర్ ఎంపీడీవో జీ తిరుపతి ఎంపీఓ ఎండి వాజిద్ పంచాయతీ ఇంజనీర్ సమ్మిరెడ్డి ఎంపీటీసీలు రాగిడి రవీందర్ రెడ్డి గోపు లావణ్య నారాయణరెడ్డి బోడ కుంటి లక్ష్మీ చిన్నస్వామి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ నాయకులు బోడ కుంటి శంకర్. పడాల రాజు కంకణాల భాస్కర్ రెడ్డి అంకం రమేష్ చీకట్లో మొండయ్య మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ గూగులో తు నిమ్మ. తంగెళ్ల నరసింహారెడ్డి. వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే విజ్జన్న



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 07(అక్షరం న్యూస్):** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు ఓదెల మండలంలోని రూప్ నారాయణపేట గ్రామంలో గురువారం గృహజ్యోతి పథకాన్ని ,విద్యుత్ ఏ డి, మధుకర్ ఏఈ మల్క రాజమల్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి రెడ్డి.కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ మాట్లాడుతూ బీద బడుగు బలహీన ప్రజలకు మేలు చేకూర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపట్టిందని తెలిపారు.వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పొత్కపల్లి ట్రాన్స్కో సెక్షన్ పరిధిలో దాదాపు 4310 విద్యుత్ కనెక్షన్ ఉన్నాయని దీనిలో 50% వరకు 200 యూనిట్ల వరకు ఉచిత పథకానికి అర్హులుగా తేలారని తెలిపారు మిగిలినవారు ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు ఇచ్చిన వాటిలో యూఎస్ కు బదులు సర్వీస్ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని కొందరికి వారు దరఖాస్తులు చేసిన తప్పిదం వల్ల పథకానికి అనర్హులుగా అయ్యారని తెలిపారు సరి చేసుకొనివారు ఎప్పుడైనా సరే గృహ జ్యోతి పథకానికి స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు సమర్పించినట్టయితే వాటిని సరి చేస్తామన్నారు. ఎవరు ఎలాంటి అపోహ చెందవద్దని అర్హులైన వారందరికీ ఉచిత గృహ జ్యోతి వర్తిస్తుందని తెలిపారు. ఫిబ్రవరిలో 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించిన వారికి ఈ మార్చిలో జీరో బిల్లు వస్తుందన్నారు.
ఎన్నికల్లో ఇచ్చిన హామిలో భాగంగా మాట తప్పకుండా మడమ తిప్పకుండా జీరో బిల్ 200 యూనిట్ల వరకు పథకాన్ని హమాలు చేసింది అన్నారు గతం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ అమలు చేసారని మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే నాలుగో హామీ అయిన గృహజ్యోతి పథకంలో గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందింస్తుంది అన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు. గత ప్రభుత్వాలు విద్యుత్ బిల్లులు ప్రజల పై భారాన్ని మోపి నడ్డివిరిచాయి అన్నారు.. కానీ కాంగ్రెస్ అధికారంలో వచ్చిన 90 రోజుల్లో ఉచిత విద్యుత్ పథకం అమలు చేయడం హర్షణీయ ము అన్నారు. సొంతింటి నిర్మాణానికి 5లక్షలు.. ఈ నెల 11 నుంచి ఇందిరమ్మ ఇండ్ల పథకం ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని తెలిపారు నిరుపేదలకు అండగా ఉండాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి కరెంటు ఏడి మధుకర్ ఏయ్ మలక రాయమల్లు సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాజీ సర్పంచ్ అంకం రమేష్ ఎంపీటీసీ గోపు లావణ్య నారాయణరెడ్డి రాగిడి రవీందర్ రెడ్డి నాయకులు పడాల రాజు కంకణాల భాస్కర్ రెడ్డి చీకట్ల మొండయ్య.. మల్లారెడ్డి. తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గృహజ్యోతి, గృహలక్ష్మి పథకాల లబ్దిదారులను తిరిగి విచారణ చేయించాలి

- ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలి డీసీఎంఎస్ చైర్మన్: కొత్వాల



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ /మార్చ్.07/ అక్షరం న్యూస్:** గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కు, గృహలక్ష్మి పథకం కింద గ్యాస్ సిలిండర్ మంజూరులో సాంకేతిక లోపంతో కొంత మందిని అనర్హులుగా గుర్తించారని, అట్టి వారిని తిరిగి దరఖాస్తు చేసుకొనేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు కోరారు. గురువారం పాల్వంచ మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు కేంద్రాన్ని కొత్వాల పరిశీలించారు. మండల పరిషత్ అధికారి విజయభాస్కర్ రెడ్డి తోపాటు సిబ్బంది తో చర్చించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రజాపాలన సభలలో ప్రజలు దరఖాస్తులు ఇచ్చారని, కొంతమందికి తెలియక పోవడం వలన, సాంకేతిక లోపాలతో, అసంపూర్తిగా దరఖాస్తులు పెట్టారన్నారు. అట్టివారికి పథకం అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. వారి వద్ద నుండి సంపూర్ణమైన వ్యక్తిగత విషయాలను తీసుకొని వారికీ పథకాలు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ విజయభాస్కర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్లు చౌగాని పాపారావు, భూక్యా కిషన్, ఎంపీటీసీ భూక్యా శంకర్, కాంగ్రెస్ నాయకులు దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, వజ్జల రాము, తెల్లం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు..

- గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేసిన కరస్పాండెంట్ టీకే ప్రసన్నన్..



**ఖమ్మం/తల్లాడ మార్చి 7 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల కేంద్రంలోని యూనివర్సల్ విద్యాలయంలో గురువారం మహిళదినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు వివిధ కార్యక్రమాలు నిర్వహిచారు. శుక్రవారం శివరాత్రి పండుగ శేలవు దినం కావటంతో మహిళా దినోత్సవాని గురువారం ఘనంగా నిర్వహిచారు. తోలుత మహిళదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు ఆటల పోటీలు నిర్వహిచారు. గెలిపొందిన మహిళలకు బహుమతిలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ టి కె ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా,ఇంచార్జి ప్రిన్సిపాల్ యాకుబ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మోహన్, నగేష్,వై అరుణ, నాగమణి,లావణ్య, జాన్సీ, బీజాన్, కటికి కృష్ణవేణి, ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడుకు నివాళులర్పించిన డీసీఎంఎస్ చైర్మన్



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చ్.07 /అక్షరం న్యూస్బీ:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన తెలంగాణ ఉద్యమకారుడు దాసరి శ్రీనివాస్ ముదిరాజ్ కు ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు నివాళులర్పించారు. గురువారం పాల్వంచ కేటిపిఎస్ ఇంటర్మీడియట్ కాలనీలో శ్రీనివాస్ దశదిన కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొని సంతాపం తెలిపారు. అయన అకాలమరణం కలిచివేసిందన్నారు.శ్రీనివాస్ కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ యర్రంశెట్టి మధుసూదన్ రావు, కాంగ్రెస్ నాయకులు దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, వజ్జల రాము తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం శక్తితో ఎదగాలి




**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి07/అక్షరం న్యూస్:** మండల పరిధిలోగురువారం ప్రపంచ మహిళా దినోత్సవం ముందస్తుగా జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో రాజ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారీశక్తి కార్యక్రమంలో మునిసిపల్ ఆఫీస్ నుండి పాత బస్టాండ్ వరకు ఫిట్నెస్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ కమలాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ మేరమ్మ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి తాహెర్, రాజ్ కుమార్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు రత్నకుమారి, మహిళలు,విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ఎదగాలన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు వారు శు భాకాంక్షలు తెలిపారు. మహిళలకు సంబంధించిన స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలలో రాజు కుమార స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషిని వారు ప్రశంసించారు.

## అయిజ పీఎస్సీకి ఇద్దరు డాక్టర్లను నియమించాలంటూ డిఎంహెచ్ఓకు వినతి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి07/అక్షరం న్యూస్:** మండల పరిధిలో జోగులాంబ గద్వాల ఐజ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఇద్దరు డాక్టర్లు కేటాయించాలంటూ ఎంపీపీ ప్రహ్లాద రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపిటిసి సుందర్ రాజు, మేడికొండ సర్పంచి తిప్పారెడ్డి మరియు ఎంపిటిసిలు జిల్లా వైద్యాధికారి శశికళకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఇద్దరు డాక్టర్లు ఉండగా ఇప్పుడు కేవలం ఒక మహిళ డాక్టర్ మాత్రమే ఉంది అందువల్ల ఆస్పత్రికి వచ్చే పేషెంట్లకు సరైన వైద్యం అందడం లేదని ఆయన అన్నారు. గతంలో ఇద్దరు డాక్టర్లు ఓపి ఎక్కువగా ఉండేదని ఇప్పుడు ఓపి తక్కువగా ఉందని అన్నారు. మండలంలో లక్షకు పైగా ప్రజలు ఉన్నారని కనుక ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని ఇద్దరూ డాక్టర్లను నియమించాలని అన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**-మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో...**
**-లౌకికవాద ప్రజాస్వామ్య రక్షణకై పోరాడుదాం**
**-జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి**



**భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం/మార్చి7/అక్షరంన్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శేషగిరి భవన్లో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న హింస అణచివేత దోపిడి అత్యాచారాలను సామ్రాజ్యవాద విష సంస్కృతి మనువాద సంస్కృతి సనాతన సంప్రదాయాల ఆచారాల పేరుపై మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని, బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి మహిళలపై అగిత్యాలకు అంతే లేకుండా పోతుందని వీటిని అరికట్టడంలో మోడీ ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని విమర్శించారు. అనంతరం కౌన్సిలర్ పద్మజ, మున్నా లక్ష్మి కేక్ కట్ చేసి సీనియర్ కామ్రేడ్స్ కు శాలవతో సత్కరించారు. అమ్మలోని గొప్పతనాన్ని పాట రూపంలో జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ పాడి వినిపించారు. ఈ కార్యక్రమాన్ని ధూంధాం గా ఆటపాటలతో సంతోషంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాళ్లు కరిష రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, షాహిన్, ఎస్ విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, మద్దెల విజయలక్ష్మి, పోలమురు ధనలక్ష్మి, వీణ, రాములమ్మ, శాంతి, నాగమణి, కుంటి పుష్ప, సునీత, పాకాల లక్ష్మి, రేణిగుంట్ల లక్ష్మి, ప్రమీల, షమీంమ్, బుజ్జి, దాసుల పుష్ప, మంగ, క్రాంతి,ప్రభావతి, వయిదా, మాలతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పురోహితులను సన్మానించిన కమిటీ సభ్యులు



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ మార్చి 7:** పురోహితులను బొడ్రాయి పునర్ ప్రతిష్ట వార్షికోత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. గత మాసం 24, 25 తేదీలలో నిర్వహించిన బొడ్రాయి వార్షికోత్సవంలో భాగంగా పూజలు నిర్వహించిన పురోహితులను గురువారం పట్టణంలోని బొడ్రాయి పునః ప్రతిష్ట వార్షికోత్సవ కమిటీ సభ్యులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి స్వగృహంలో బ్రహ్మణోత్తములకు పురుపాక సంఘ చైర్మన్ %ు% కమిటీ చైర్మన్ డా. పాల్వాయి రాంమోహన్ రెడ్డి కమిటీ సభ్యులు ఎడ్ల వేణుమాధవ్, ఎడ్ల రమేష్, ఆకుల హరిప్రసాద్, పిల్లి సుధాకర్, తదితరులు ఘనంగా సన్మానించారు.

# సుదీర్ఘకాలం తర్వాత “మన ఇసుక-మన వాహనం” అందుబాటులోకి తెస్తున్నాం

**- ఇసుక ర్యాంపు ఏర్పాటు గృహ యజమానులకు ఊరట**
**- చాటివారిగూడెం ఇసుక ర్యాంపు ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**భద్రాద్రి జిల్లా /లక్ష్మీదేవిపల్లి/ మార్చ్.07/ అక్షరం న్యూస్:** సుదీర్ఘకాలం తర్వాత కొత్తగూడెం కేంద్రంలో ఇసుక ర్యాంపు ప్రారంభించుకోవడం వల్ల గృహ యజమానులకు ఊరట లభిస్తుందని, ప్రభుత్వ అభివృద్ధిపనులు సైతం వేగవంతంగా జరుగుతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ పరిధిలోని చాటివారిగూడెంలో “మన ఇసుక-మన వాహనం”పేరుతో ఏర్పాటుచేసిన ఇసుక ర్యాంపును గురువారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలకు ఇసుక అందుబాటులో లేకపోవడం వల్ల నియోజకవర్గ కేంద్రంతో పాటు పరిసర గ్రామాల గృహ యజమానులు తీవ్ర ఇబ్బందులు పడటాన్ని గుర్తించి ఇసుక ర్యాంపు ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందన్నారు. స్థానికంగా ఇసుక కొనుగోలు చేసే వెసులుబాటుతో ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయని అదేవిధంగా నియోజకవర్గంలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతాయన్నారు. గృహ యజమానులకే కాకుండా పరోక్షంగా వేలాది మంది భవన నిర్మాణరంగ కార్మికులకు ఉపాధి మెరుగుపడుతుందని తెలిపారు. మరిన్ని ర్యాంపుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.



నూతనంగా ఏర్పాటుచేసిన ర్యాంపును సద్వినియోగ చేసుకోవాలని సూచించారు. ర్యాంపు ప్రారంభ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, మండల తహసిల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో చలపతిరావు , పంచాయతిరాజ్ ఏఈ రామకృష్ణ, ఎంపీఓ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శివాని, ఎస్ ఆర్ వో రాము, ఎంపీపీ సోనా, ఎంపిటిసి గోవింద్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ కూచిపూడి జగన్నాథం, స్థానికులు భూక్యా దస్రు, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిలారు ప్రసాద్, మురళి, తాళ్ల వెంకటేశ్వర్ రావు, పూనేం శ్రీనివాస్, మిర్యాల రాము, ఎండి గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమగ్రాభివృద్దే లక్ష్యంగా ప్రణాళికలు

**- నియోజకవర్గ గ్రామీణ రహదారులకు మహర్దశ**
**- రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**- లక్ష్మీదేవిపల్లి ఏజెన్సీ గ్రామాల్లో రోడ్డుపనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

**భద్రాద్రి జిల్లా/ లక్ష్మీదేవిపల్లి /మార్చ్.07/ అక్షరం న్యూస్ :** కొత్తగూడెం నియోజకవర్గంలోని గ్రామీణ రహదారులకు మహర్దశ రాబోతోందని, వివిధ పథకాలతో నియోజకవర్గ వ్యాప్తంగా రహదారుల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని రేగళ్ల, మైలారం, బంగారుచెలక, చంద్రలగూడెం తదితర గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణపనులు గురువారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన శంకుస్థాపన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు, పెండింగ్ సమస్యల పరిష్కారమే అజెండాగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలనుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఎన్ఆర్ఈజిఎస్, డిఎంఎఫ్, సిఆర్ఆర్ తదితర పథకాల క్రింద రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల పరిధిలో ఇప్పటికే సుమారు రూ. 4కోట్లకు పైగా నిధులతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో జరిగేలా అధికారులు, ప్రజలు పర్యవేక్షించుకొవాలని సూచించారు. కార్యక్రమాల్లో కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే సాబీర్ పాషా, లక్ష్మీదేవిపల్లి ఎంపీపీ బుక్యా సోనా, తాసిల్దార్ వరప్రసాద్, పంచాయతిరాజ్ ఏఈ రామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ వెంకటస్వామి,ఎంపిటిసి నునవత్, గోవింద్, చలిగంటి శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు కంచర్ల జమ్ములయ్య, భూక్యా శ్రీనివాస్, స్థానిక నాయకులు దీటి లక్ష్మీపతి, కంటెం సత్యనారాయణ, శేఖర్, పరుపర్తి రాజు, దారా శ్రీనివాస్, కొమరం లలిత, రాజబాబు, రాంబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మడక ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 07(అక్షరం న్యూస్):** మహిళల శ్రమకు గౌరవం లభించిన నాడే నిజమైన మహిళా దినం. -పి.అశోక్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు ఈ సందర్భంగా పడక ప్రభుత్వ పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నేర్పించారు ఈ సందర్భంగా పలువురు మహిళా ఉపాధ్యాయులకు శాలులతో సన్మానించారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ 18వ శతాబ్దం లో యూరప్ లో పారిశ్రామికరణ ప్రారంభం అయిన తరువాత పెట్టుబడి దారులు పరిశ్రమలో పురుషులను కాకుండా స్త్రీలతో కూడా తక్కువ వేతంతో రోజుల్లో 18 గంటలు పనిచేయించే వారు.పాలిచ్చే తల్లులకు పిల్లలకు పాలిచ్చే సమయానికి కూడా జీతం కోత విధించి వారి శ్రమను దోసుకొనే వారు. ఇది యూరప్ కాకుండా ప్రపంచవ్యాప్తంగా మహిళ శ్రమకు గౌరవం ఇచ్చేవారు కాదు.జర్మన్ కమ్యూనిస్ట్ నాయకురాలు క్లారాజట్కిన్ గారి ఆధ్వర్యంలో మహిళలు ప్రపంచవ్యాప్తంగా ఉద్యమాలు చేసి మార్చ్8 నీ అంతర్జాతీయ మహిళా దినం గా ప్రకటించడం జరిగింది. కానీ అప్పటినుండి మహిళ పట్ల ప్రపంచ వ్యాప్తంగా దాడులు జరగడం ,గృహహింస పనిచేసే ప్రదేశాలలో వేదింపులు రోజు పత్రికలలో చూస్తున్నాం.సమాజం లో సగభాగం అయిన మహిళ పట్ల గౌరవం ఇస్తు వారి శ్రమను గౌరవించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహిలావుపాధ్యాయినిలు జి రమాదేవి ని,పి.సుహాసిని ని మధ్యాహ్న



భోజన కార్మికురాలు లక్ష్మి,పాఠశాల అయా లక్ష్మి,ఈ విద్యాసంవత్సరం రెగ్యులర్ గా విద్యార్థులను బడికి పంపిన తల్లి శ్రీమతి సౌదరి మమత ని సన్మానించడం ఘనంగా శాలువులతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యకమిటి చైర్మన్ నోముల రమణారెడ్డి ఉపాధ్యాయులు ఎం.సిద్దయ్య , ఎస్.సత్యనారాయణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయరంగంలో ఆధునిక విజ్ఞానాన్ని జోడిస్తే మెరుగైన ఫలితాలు

**- కిసాన్ మేళా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే**
**- వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులతో అధిక లాభాలు కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేని**

**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ మార్చ్.07/ అక్షరం న్యూస్ :** వ్యవసాయ రంగంలోకి వచ్చిన నూతన పద్ధతులలో అవలంబిస్తే తక్కు ఖర్చుతో అధిక దిగుబడిని పొందేందుకు వీలుంటుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. త్రి ఇంక్లైన్ కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం ఏర్పాటుచేసిన కిసాన్ మేళా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి అయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సదస్సులో కూనంనేని మాట్లాడాతూ వ్యవసాయరంగంలో అధునాతన పరిజ్ఞానాన్ని జాడిస్తేనే ఆశించిన ఫలితాలు దక్కుతాయని అన్నారు. ప్రస్తుతం అధునాతనమైన వ్యవసాయ పరికరాలు అందుబాటులోకి వచ్చాయని వాటి ద్వారా పెట్టుబడితోపాటు సమయం ఆదా అవుతుందని చెప్పారు. వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖ అధికారులు ఎప్పటికప్పుడు తగిన సలహాలు సూచనలు అందజేయాలని, శాస్త్ర వేత్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునే అంశాలపై రైతులకు అవగాహల కల్పించాలని కోరారు., ఈ సందర్భంగా పలువురు అభ్యుధయన రైతులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం వివిధ కంపినీలు, వివ్యవసాయ శాఖా అధికారులు ఏర్పాటుచేసిన స్టాల్స్ను తిలకించారు. కార్యక్రమంలో అధికారులు బాబు రావు, సూర్యనారాయణ,




వెంకట్రావు, దామోదరరెడ్డి, వీరహన్మంతరావు, అలీ, రమేష్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రవి సీడ్స్ అధినేత రవి, వ్యవవసాయ శాఖా, అనుబంధ శాఖల అధికారులు దేశి డీలర్లు, వివిధ సంస్థల ప్రతినిధులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# స్థానాల లక్ష్మీపురంలో జాతరకు ఏర్పాట్లు పూర్తి..





**- పరిశీలించిన వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్**
**- నేడే మహాశివరాత్రి, భారీగా హాజరుకానున్నా భక్తులు..**

**ఖమ్మం/ వైరా మార్చి 7 (అక్షరంన్యూస్):** వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు ముస్తాబు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8వ తేది నుండి 11వ తేది వరకు ఐదు రోజులపాటుఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మార్చి8 న ప్రత్యేక అభిషేక పూజలతో జాతర ప్రారంభం అవుతుందని 8వ తేది అర్ధరాత్రి 12 గంటలకు శివపార్వతుల స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకుభారీస్థాయిలో భక్తులు హాజరై స్వామి వారి కళ్యాణం తిలకించి ప్రసాదాలను అందుకుంటారని తెలిపారు. ఈ జాతరలో ప్రతి ఏటా లక్షమంది మంది భక్తులు స్వామి వారి దర్శనంచేసుకుంటారు. మహాశివరాత్రిపర్వదినం నాడు భక్తులు పితృదేవతలకు పిండ ప్రదానాలు గావించి పుణ్యస్నానాలు చేసి స్వామి వారిని దర్శించుకుంటారని భక్తుల కోసం సకల ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయకార్యనిర్వాహణ అధికారి తెలిపారు. భక్తులకు తొక్కిసిలాట జరగకుండా క్యూలైన్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. జాతరలో వినోదం కల్పించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగే జాతర ఉత్సవ ఏర్పాట్లను వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. మహాశివరాత్రి రోజు జరిగే శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క దంపతులు హాజరై కళ్యాణం జరిపిస్తారని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం స్నానాల లక్ష్మీపురం గ్రామానికి కొత్తగా బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మండల అధికారులు, దేవాలయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి

**- పురపాలక సంఘ కార్యాలయం ఎదుట ధర్నా**
**- కమిషనర్ రవీందర్ కు వినతి పత్రం సమర్పించిన సిపిఎం నాయకులు**




**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ మార్చి 7:** మంచినీటి సమస్య తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మానుకోట మంచినీటి సమస్యను పరిష్కరించాలని పురపాలక సంఘ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్ రవీందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎప్పుడు లేని విధంగా ఫిబ్రవరిలోనే నీటి ఎద్దడి ఏర్పడడం జరిగిందని అన్నారు. గత సంవత్సరం సరిగా వర్షాలు పడకపోవడం వలన ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటి సమస్య ఏర్పడిందని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం నీటి సమస్య శాశ్వతంగా పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చి మిషన్ భగీరథ ద్వారా పైపులైన్లు వేసి పట్టణానికి మంచినీటి సమస్య పరిష్కరిస్తామని చెప్పిద50 శాతం ప్రాంతాలలో పైపులైన్లు వేసి నారు ఇంకా అన్ని పరిసర ప్రాంతాలలో కాలనీలలో పైపులైను వెయ్యలేదాని విమర్శించారు. అదేవిధంగా వేసవి ప్రారంభమైంది పాలేరు రిజర్వాయర్ లో నీళ్లు లేవని అవి భగీరథ స్కీముకు సరిపోవని వార్తలు వినవస్తున్నాయి. ఇప్పటికే పట్టణం ప్రజలకు ఇవ్వవలసిన భగీరథ నీటి వాటాలో 40% వాడుకోవాలని పెట్టినట్లు తెలిసింది. ఇదే జరుగుతే మొత్తం పట్టణ ప్రజలకు తీవ్ర నీటి సమస్య ఏర్పడుతుంది. పట్టణానికి మున్నేరు వాగు నుండి వచ్చే నీటిని అలర్ట్ చేయాలని బోర్లు బావులు రిపేరు చేయాలని ట్యాంకర్ల ద్వారా నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మంచి ఏంటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టకుండా అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పురపాలక సంఘ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి,పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్,పట్టణ కమిటీ నాయకులు రావుల రాజు. హేమ నాయక్. తోట శీను. తజ్జు గౌని వెంకన్న. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు




**- మహిళ లేకుండా పురుషుడు జీవితాన్ని కొనసాగించలేడు**
**- మొదటి అదనపు జిల్లా జడ్జి డాక్టర్ ఎం. శ్యాం శ్రీ**

**భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం/మార్చి 7/అక్షరం లీగల్ :** జిల్లా కోర్టు భవన సముదాయంలోని సమావేశ మందిరంలో మహిళా దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి అదనపు జిల్లా జడ్జి డాక్టర్ ఎం. శ్యాం శ్రీ మాట్లాడుతూ పురుషులు లేని జీవితాన్ని మహిళ ఊహించుకోలేదని, అలాగే మహిళ లేకుండా పురుషుడు జీవితాన్ని కొనసాగించలేడన్నారు. సమాజ గమనానికి మహిళలు పురుషులు సమాన పాత్ర పోషించాలని అదేవిధంగా మహిళ శిశువును జన్మించగానే భారంగా తలచి వడ్ల గింజ వేసి చంపేస్తాయి నుంచి స్త్రీని సమాన హోదాతో గౌరవించే స్థాయికి ఎదిగినప్పటికీ మహిళలకు ఇచ్చిన స్వతంత్రం దుర్వినియోగపరచ రాదని ఉద్బోధించారు. అలాగే ఉద్యోగ రిజర్వేషన్ను పొంది ఉద్యోగ బాధ్యతలలో నేను స్త్రీని కాబట్టి ఈ పని చేయలేను, ఈ పని చేయను అని అనడం అసమంజసమని పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్న మహిళలు తాము నిర్వర్తించే ఉద్యోగ బాధ్యతలు కూడా సమానంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ మాట్లాడుతూ మహిళల పట్ల వివక్షల సమస్య పోలేదని నేటికి వివక్ష ఇంకా కొనసాగుతున్నదని ఈవివక్షకు, వివక్షతకు మూల కారణం సొంత ఆస్తి (ప్రైవేట్ ప్రాపర్టీ) సముపార్జన నుంచి ప్రారంభమైనదని సమాజం లోని కుల వ్యవస్థలు, అగ్రవర్ణాలు, వెనుకబడిన వర్గాలను వివక్షతో చూడడం, వెనుకబడిన వర్గాల వారు అణగారిన నిమ్మ వర్గాల వారిని వివక్షతతో చూడడం నిమ వర్గాల వారు భరించిన వివక్షతను తన ఇంటి మహిళపై వివక్షత చూపి సమాజంపై తనకున్న కసిని తీర్చుకుంటు న్నాడని ఈ విధంగా చూస్తే నిమ్మ వర్గాల వారి కంటే అట్టడుగున మహిళలు వివక్షతకు గురి అవుతున్నారని ఈ విషయాన్ని అంబేద్కర్ గారు తెలియజేశారని ఉదాహరించారు. ఈ కార్యక్రమ%శీ%లో కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సర్వీసెస్ కార్యదర్శి గొల్లపూడి భానుమతి, మొదటి అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ.సుచరిత,రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. సాయి శ్రీ, మూడవదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వి. శివ నాయక్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దుండ్ర రమేష్, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, కోశాధికారి సంతోష్ లాల్ సాహూ, లైబ్రరీ కార్యదర్శి వై.వై. నాయుడు, ఆటలు, సంస్కృతిక కార్యదర్శి పిట్టల రామారావు, మహిళా ప్రతినిధి ఏ మనోరమ, ఈసీ మెంబర్ జీకే అన్నపూర్ణ, సీనియర్ జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, న్యాయశాఖ మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.అడిగిన వెంటనే అనుమతించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ కు కొత్తగూడెం బార్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది.

# లంబడితండాలో మహిళా దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజ్జన్న



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 07(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని లంబడి తండ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడైతే మహిళలను పూజించబడతారో అక్కడ లక్ష్మి తాండవిస్తుందని మహిళలు అన్ని రంగాల్లో ముందుకు నడవాలని అన్నారు గత చరిత్ర 18వ శతాబ్దం లో యూరప్ లో ప్రారిశ్రామికరణ ప్రారంభం అయిన తరువాత పెట్టుబడి దారులు పరిశ్రమలో పురుషులను కాకుండా స్త్రిలతో కూడా తక్కువ వేతంతో రోజుల్లో 18 గంటలు పనిచేయించే వారు.పాలిచ్చే తల్లులకు పిల్లలకు పాలిచ్చే సమయానికి కూడా జీతం కోత విధించి వారి శ్రమను దోసుకొనే వారు. ఇది యూరప్ కాకుండా ప్రపంచవ్యాప్తంగా మహిళ శ్రమకు గౌరవం ఇచ్చేవారు కాదు.జర్మన్ కమ్యూనిస్ట్ నాయకురాలు క్లారాజట్కిన్ ఆధ్వర్యంలో మహిళలు ప్రపంచవ్యాప్తంగా ఉద్యమాలు చేసి మార్చ్8 నీ అంతర్జాతీయ మహిళా దినం గా ప్రకటించడం జరిగింది. కానీ అప్పటినుండి మహిళ పట్ల ప్రపంచ వ్యాప్తంగా దాడులు జరగడం ,గృహహింస పనిచేసే ప్రదేశాలలో వేదింపులు రోజు పత్రికలలో చూస్తున్నాం.సమాజం లో సగభాగం అయిన మహిళ పట్ల గౌరవం ఇస్తు వారి శ్రమను గౌరవించాలని అన్నారు . ఎంపీపీ కూనారపు రేణుకాదేవిదితండా మాజీ సర్పంచ్ గుగులోతు లక్ష్మి తో పాటు మహిళలు మరియు మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి తాసిల్దార్ బి యా కన్నా రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్ ఎంపీ ఓ ఎండి వాజిద్ సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఎంపిటిసి గోపు లావణ్య నారాయణరెడ్డి గుండేటి ఐలయ్య యాదవ్ గుగులోతు నిమ్మ నాయక్ తోపాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 11.5 టన్నులు కేజిల నిషేధిత గంజాయి దహనం

**-28 కోట్ల రూపాయలకు పైగా విలువ....**
**- గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు..**
**- ఎస్పీ రోహిత్ రాజు ..**



**భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం/మార్చి7/అక్షరం న్యూస్ :** జిల్లాలోని 06 పోలీస్ స్టేషన్లలో నమోదైన 33 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 11,545 కేజిల నిషేధిత గంజాయిని గురువారం హేమచంద్రాపురం గ్రామ శివార్లలోని నిర్మానుష అటవీ ప్రాంతంలో పర్యావరణ కాలుష్య నియంత్రణా నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ 28 కోట్ల రూపాయలకు పైగా ఉంటుంది. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు , సభ్యులైన భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, డీసిఆర్బీ సిఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఆర్ఐ ఎంటిఓ, ఆర్ఐ వెల్ఫేర్ కృష్ణారావు, ఆరెఎస్సై జగన్ ఆధ్వర్యంలో కోర్టు వారి అనుమతి తీసుకుని ఈ నిషేధిత గంజాయిని ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేయడం జరిగింది. ముందుగా జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ స్టేషన్ల వారీగా కొన్ని భాగాలుగా విభజించిన గంజాయిని హెడ్ క్వార్టర్స్ నందు తూకం వేసి పరిశీలించారు. అనంతరం దహనం కొరకు సిద్ధం చేసిన మొత్తం గంజాయిని దగ్గర్లోని అటవీ ప్రాంతానికి తరలించి తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందని తెలియజేసారు. కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారని, ఈ విధంగా అసాంఘీక కార్యాలపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్ధాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్ధాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, ట్రైనీ విక్రాంత్ సింగ్, డిఎస్పీలు రెహమాన్, సతీష్ కుమార్, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఆర్ఐలు,సీఐలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ కార్ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక..

**- గౌరవాధ్యక్షులుగా**
**తుంబూరు దయాకర్ రెడ్డి**

**ఖమ్మం/తల్లాడ మార్చి 7 (అక్షరంన్యూస్)** ఖమ్మం : ఖమ్మంజిల్లా ఆల్ కార్ డ్రైవర్స్ అసోసియేషన్ 2024-2026కి గాను నూతన కమిటీ ఎన్నికైంది. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ వ్యవస్థాపకులు, ముఖ్యసలహాదారులు ఎన్. విజయవర్మ ఆధ్వర్యంలో కమిటీని ఎంపిక చేశారు. ఈ కమిటీలో జిల్లా అధ్యక్షులుగా పి. పాపారావు, జిల్లా ఉపాధ్యక్షులుగా డి. శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిగా ఎన్. జీవనసాగర్, కోశాధికారిగా సాయికృష్ణ, సంయుక్త కార్యదర్శిగా డి. చంటి, జిల్లా సహాయ కార్యదర్శులుగా ఎస్.కె. రసూల్, జి.స్వామి, కార్యవర్గసభ్యులుగా ఎస్.కె. దస్తగిరి, సత్తిబాబు, బాబు, మధు, విజయ్, వీరా, సురేష్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి తరఫున అసోసియేషన్ అభివృద్ధికి సహాయసహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు

**- మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు బహుమతులు**



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 7 అక్షరం న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన వ్యాసరచన పోటీలు మరియు డ్రాయింగ్ పోటీలలో మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొనగా నలుగురు విద్యార్థులకు మొదటి రెండవ బహుమతులు లభించాయి ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు తీసుకున్నారు బహుమతులు పొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తౌడుపునూరి శ్రీనివాస్ కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పవన్ కళాశాల అధ్యాపకులు విభాగాధిపతులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## సీసీ రోడ్డు, డ్రైనేజీ పనుల ప్రారంభం...



**సూర్యాపేట/నేరేడుచర్ల/మార్చి07/(అక్షరం న్యూస్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నేడుచర్ల మండలం, మేడారం గ్రామంలో 15 లక్షలు రూపాయలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను భారీ నీటిపారుదల శాఖ ఫౌరసరపరాల శాఖ మంత్రి హుజూర్నగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ప్రారంభించిన నెరెడుచేర్ల జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్ ఇట్టి కార్యక్రమంలో కట్ట రామారావు, కట్టా కృష్ణయ్య, కుంజేటి జ్యోతి బాబు, డీలర్ పాండయ్య, రాకేష్, పారేపల్లి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మల్లయ్య, నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ణం యాదగిరి, మామిడి వెంకటయ్య, రాజీవ్, సత్యనారాయణ, డాక్టర్ భుజంగరావు, ముక్కంటి నాగేశ్వరరావు, బాలకృష్ణ, కెమెరామెన్ ఆర్కే, మరియు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**సూర్యాపేట/ నేరేడుచర్ల/మార్చి 07(అక్షరం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయనీలకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలు నిర్వహించారు వారికి వివిధ ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు సందర్భంగా క్లబ్ అధ్యక్షులు చల్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అని రంగాలలో రాణించాలని ఆకాశంలో సగం గా భావించే మహిళలను సమాజం సముచిత స్థానం అందిస్తూ గౌరవించాలని కోరారు కార్యక్రమంలో క్లబ్ డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు ఉపాధ్యక్షులు కర్రీ సూర్యనారాయణ రెడ్డి మహిళ సభ్యురాళ్లు రాచకొండ విజయలక్ష్మి కట్ట మాధవి ఎం జె ఎఫ్ కట్ట శ్రీనివాస్ రెడ్డి సభ్యులు మాతంగి సైదులు చిత్రం విశ్వనాథ్ ఉపాధ్యాయులు వై నరస కుమారి పద్మావతి శౌరి రషీద్ నరసింహారావు కట్ట వెంకటేశ్వర రావు కళ్యాణి అన్నపూర్ణ స్రవంతి కల్పన రవికుమార్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## తీర్థాల జాతరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు: పోలీస్ కమిషనర్



**ఖమ్మం/ తల్లాడ మార్చి 7 (అక్షరంన్యూస్):** మహాశివరాత్రి సందర్భంగా పోలీస్ కమిషనరేట్ పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుడా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. నిర్వహుకులు ఆలయ స్వాగత ద్వారం మొదలుకొని గర్భాలయం వరకు క్యూలైన్లు, చలువ పందిళ్లు, పరిసరాలు తిరిగి పరిశీలించారు.సీసీ కెమెరాలు ఏర్పాటు, పార్కింగ్, ఆర్టీసీ బస్ స్టాప్, తదితర ప్రాంతాల దగ్గర బారికేట్ల ఏర్పాటు పరిశీలించి తగిన సూచనలు చేశారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్నానపు ఘాట్ , ఇతర ప్రాంతాలలో నిరంతర విద్యుత్ కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా అధికారులతో సమన్వయం చేసుకొవాలని సూచించారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకొవాలన్నారు. కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఏస్బీ ఏసీపీ ప్రసన్న కుమార్, రూరల్ సిఐ రాజిరెడ్డి పాల్గొన్నారు.

## జైలును సందర్శించిన నామ, పువ్వాడ..



**ఖమ్మం/ తల్లాడ మార్చి 7 ( అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా కారాగారంలో రిమాండ్ లో ఉన్న బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు, మాజీ సర్పంచ్ ప్రదీప్, యువజన నాయకులు వీరేం దర్, సందీప్, రామ్, విజేత లను ములాకత్ సమయం లో ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కలిసి మాట్లాడారు.

## మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ మార్చి 7:** కలెక్టరేట్ మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళా ఉద్యోగులను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎమ్మెల్సీ తక్కళపల్లి రవీందర్ రావు, పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోఅడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## నా బలం.. అండ మీరే...

**- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం /తల్లాడ మార్చి 7 (అక్షరంన్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నాకు బలం.. అండ కార్యకర్తలు, నాయకులేనని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మంలో గురువారం నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన పార్టీ పార్లమెంటరీ స్థాయి సన్నాహక స్థాయి సమావేశం సందర్భంగా మీడియాతో మాట్లాడారు. మళ్లీ చరిత్ర పునరావృతం అవడం ఖాయమని, భారీ మెజార్టీ తో తన గెలుపు తథ్యమని నామ స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు అవిశ్రాంతంగా పని చేయడం వల్ల 1 లక్షా 62 వేల మెజార్టీ పైగా సాధించి, ఘన విజయం సాధించానని గుర్తు చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చరిత్ర పునరావృతం అయ్యేలా మెజార్టీ వస్తుందని అన్నారు. కష్టకాలంలో కార్యకర్తలకు అండగా ఉండాలని కేసీఆర్ తనను పార్లమెంట్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారని చెప్పారు. కార్యకర్తలు, నాయకుల అండ, బలం చూసుకునే బరిలో నిలిచానని అన్నారు. పార్లమెంట్ లో తెలంగాణా బిల్లు సందర్భంగా మొదటి ఓటు తానే వేసి, సమర్థించానని అన్నారు. ఖమ్మం జిల్లానే కాకుండా యావత్ తెలంగాణ పెండింగ్ ప్రాజెక్టులు, నిధులు పై అవిశ్రాంతంగా పోరాడనని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జాతీయ రహదారుల వెనుక తన సుదీర్ఘ పోరాటం ఎంతో ఉందని నామ పేర్కొన్నారు. అండగా ఉండి మంచి మెజార్టీతో గెలిపించాలని నామ నాగేశ్వరరావు కోరారు.

## మద్నూర్‌లో ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన




**మద్నూర్ /మార్చ్ 07(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని గాంధీచౌక్ లో గల న్యూ ఆదర్శ పాఠశాలలో గురువారం సాయంత్రం వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపురులను అమితంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చక్కగా చదువుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. తక్కువ కాలంలో పాఠశాల విద్యార్థులు మంచి విద్యా నైపుణ్యంతో రానిస్తున్నారని, ఇటీవల అబాకస్ పరీక్షలో న్యూ ఆదర్శ పాఠశాల విద్యార్థి సాయి సంస్కృతి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించి జాతీయ పోటీలకు ఎన్నిక కావడం గర్వకారణమని కొనియాడారు. విద్యార్థులు తల్లిదండ్రులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మారేపల్లివార్ శ్రీకాంత్, వడ్డే నాందేవ్, యాజమాన్యం మధు వ్యాస్, ఉపాధ్యాయులు, పిల్లల తల్లితండ్రులను ఘనంగా సన్మానించారు.

## గురువుకు పాదాభివందనం చేసిన గురుకుల టీచర్లు..



**ఖమ్మం / తల్లాడ మార్చి 7 (అక్షరంన్యూస్ ):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన తోట కృష్ణారావు, సూదా బ్రహ్మం గురుకుల టీచర్ లు గా ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా తమ గురువు అయినా అన్నారుగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిరాలు జీ. సరోజినీ నీ వారు గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పాదాభివందనం చేశారు. తమ విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం పట్ల వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి విజయలక్ష్మి ఉన్నారు.

# అయిజ ప్రైవేట్ నర్సింగ్ హోమ్ యాజమాన్యాలతో సమావేశం





**- వైద్యాధికారి డాక్టర్ శశికళ**

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి07/అక్షరం న్యూస్:** మండల పరిధిలో గద్వాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అయిజ పిహెచ్సి నందు ప్రైవేట్ నర్సింగ్ హోమ్ యాజమాన్యాలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ శశికళ మరియు ఉప వైద్యాధికారి డాక్టర్ సిద్ధప్ప సమావేశం నిర్వహించారు. అనంతరం సోషియల్ మీడియాలో మరియు న్యూస్ పేపర్ లో వచ్చిన విధంగా రాత్రిపూట వైద్యం అందించడం లేదని వచ్చిన కారణంగా విచారణ చేపట్టి ఎందుకు వైద్యం రాత్రిపూట అందించడం లేదని అడగగా యాజమాన్లు ఇచ్చిన సమాచారం ఏమంటే మా పరిధిలో ఉన్నంతవరకు వైద్యం చేస్తామని మా పరిధి దాటిన వైద్యాన్ని అందించలేమని అప్పుడు వారిని పై ఆసుపత్రులకు రెఫర్ చేస్తామని హామీ ఇచ్చారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ తెలిపారు.ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు రికార్డులు సక్రమంగా నిర్వహించి చేసే అన్ని స్కాన్లకు రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచన చేశారు.ఇట్టి సమావేశంలో జిల్లా మాస్ మీడియా అధికారి మధుసూదన్ రెడ్డి,ఎంపిహెచ్ఈఓ ఓబులేష్ ప్రైవేట్ డాక్టర్లు డాక్టర్ కిరణ్ డాక్టర్ విశ్వక్ డాక్టర్ దయాసాగరి డాక్టర్ నాగార్జున డాక్టర్ పుష్ప భాష డాక్టర్ ప్రవర్ధన్ మొదలగు డాక్టర్లు పాల్గొన్నారు.

# 10 తారీకు జరిగే రీజియన్ మీట్‌ను జయప్రదం చేయండి

**- రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్**





**ఖమ్మం/ వైరా మార్చి 7 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లాలో రీజియన్ త్రీ లో ఉన్న జోన్ 1 జోన్ 2 జోన్ 3 ఖమ్మం క్లబ్బు ఖమ్మం గ్రేట్ ఖమ్మం స్తంభాద్రి ఖమ్మం స్టార్స్ వైరా లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ మధిర గోల్డ్ క్లబ్బు కల్లూరు లయన్స్ క్లబ్ తల్లాడ ఏవీఎం బంజర క్లబ్బులు అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు జోన్ చైర్మన్లు జిల్లా కమిటీ సభ్యులు పదో తారీకు ఆదివారం శ్రీ హరి హరి సుత అయ్యప్ప క్షేత్రం దగ్గర ఉన్న నిమిషాంబిక కళ్యాణమంటపంలో జరిగే రీజియన్ మీట్ ను జయప్రదం చేయాలని రీజియన్ చైర్ పర్సన్ లగడ పాటి ప్రభాకర్ రావు ఈరోజు జరిగిన సమావేశంలో తెలిపారు. పదో తారీకు జరిగే రీజియన్ మీట్ లో బ్యానర్ ప్రదర్శన ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమం ఉంటుందని. తెలిపారు 8 నెలల కాలంలో క్లబ్బులు చేసిన సేవా కార్యక్రమాలకు అవార్డులు కూడా ఉంటాయని ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి క్లబ్బుల కార్యక్రమాలు మొదలవుతాయని కావున సభ్యులతో పాటుగా కుటుంబ సభ్యులు కూడా సకాలంలో సమయపాలన పాటించి పాల్గొని రీజియన్ మీట్ జయప్రదం చేయాలని ప్రభాకర్ రావుతెలిపారు. రీజియన్ మీట్ ప్రోగ్రాం చైర్ పర్సన్ వుంద్రు శ్యాంబాబు మాట్లాడుతూ రీజియన్ మీట్ కు ముఖ్యఅతిథిగా ఎన్నారై ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ బాబు బయన్న స్పెషల్ ఇన్వైట్ గా వైస్ డిస్టిక్ గవర్నర్ టు నంబూరి మధుసూదన్ రావు కీనోట్ స్పీకర్ గా డాక్టర్ కాపా మురళీకృష్ణ గెస్ట్ ఆఫ్ ఎక్సెన్స్ గాట్ అంబాసిడర్లు మోత్కూరు మురళీధర్ రావు వెంపటి లక్ష్మీనారాయణ దారా కృష్ణారావు ఏ రాఘవరెడ్డి గెస్ట్ ఆప్ ఆనర్స్ గా జి ఎల్ టి కోఆర్డినేటర్ కొండపల్లి రేణుక జీఎస్టీ కోఆర్డినేటర్ దశరథి జిల్లా జిఈటి కోఆర్డినేటర్ శివ శంకర్ సింహాద్రి ఎఫ్ డబ్ల్యూ సి కోఆర్డినేటర్ కొమ్మినేని భారతి జోన్ చైర్మన్ లు డి పి సి రావు డాక్టర్ శ్రీధర్ గౌడ్ చలువాది నగేష్ తదితరులు పాల్గొంటారని కావున రీజియన్ మీట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రెటరీ వై బుచ్చి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఇందిరాగాంధీని స్ఫూర్తిగా తీసుకోవాలి...

**- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్**



**ఖమ్మం/ తల్లాడ మార్చి 7 (అక్షరంన్యూస్):** మహిళలు ఇందిరా గాంధీని, ఆదర్శంగా తీసుకొని రాజకీయ చైతన్యం తో, మహాత్మ సావిత్రి బాయి పూలేను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక చైతన్యంతో ముందడుగు వేయాలని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం కామేపల్లి మండలం కొమ్మి నేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వెలుగు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, మెహందీ కార్యక్రమం, ఓటర్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని, పాత సాంప్రదాయాలను కట్టుబాట్లను పక్కకు నెట్టి, చదువుకోవాలని, ఇంటికి దీపం ఇల్లాలు అన్నట్లు పిల్లలకు చదువు విజ్ఞానము నేర్పించవలసిన బాధ్యత మహిళలదేనని, రాజకీయ చైతన్యంతో ముందడుగు వేసి దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ వీరభద్రం, మండల ఏపీఎం సురేంద్రబాబు, అనురాధ నాగేంద్రబాబు, మల్లయ్య వంశీ అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్లు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి నిలయంలో ఘనంగా వివాహ వార్షికోత్సవ వేడుకలు..

**- అనాధ దివ్యంగా పిల్లలకు అన్నదానం..**



**ఖమ్మం/వైరా మార్చి 7 (అక్షరంన్యూస్):** సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, మోహన్ రావు దంపతుల సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవ వేడుకలను గురువారం బోనకల్ లోని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు ఘనంగా నిర్వహించారు. వారి దత్త పుత్రిక సోనూ చేతులమీదుగా శాంతి నిలయంలో ఉన్న అనాధ దివ్యంగా పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని, ఉన్నంతకాలం సామాజిక బాధ్యతతో సేవ చేయాలనే ఆలోచన, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. అనంతరం శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్ ఆల్ ఫీ, సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న దివ్యాంగులకు చేయూత అందించాలని కోరారు. నిరంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ జీవితంలోని ప్రతి ముఖ్యమైన వేడుకలను శాంతి నిలయంలో జరుపుకుంటున్న గుడిమెట్ల రజిత, మోహన్ రావు దంపతులకు శాలువాలు కప్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శాంతి నిలయం సిస్టర్స్ ప్రేమ, శృతి, శ్యామల, రోషాలియా పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలి

**- అపరిస్కృతముగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**




**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ మార్చి 7:** పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని, అపరిష్కృతముగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శ్రావణ్, రెండో ఏఎన్ఎం నాయకులు జ్యోతి, అశ్వినిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండో ఏఎన్ఎం లు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ.... నేషనల్ హెల్త్ మిషన్ నందు పిహెచ్సి, యుపిహెచ్సిలలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు కాంట్రాక్ట్ ప్రాతిపదికన నేషనల్ హెల్త్ మిషన్ నందు పని చేస్తున్నారని. వాస్తవానికి వీరి జీతం కేవలం 27వేలు రూపాయలు మాత్రమే ఉందని . పి.ఎఫ్ కటింగ్ లు కాగ 25 వేల రూపాయలు జీతం చేతికి వస్తుందని. వారు 33 రకాల రికార్డులను నిర్వహించటంతో పాటు 33 యాప్ లను కూడా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. వీరికి ప్రభుత్వం నుండి ఎటువంటి టి.ఎ, డి.ఎలు కూడా మంజూరు చేయడం లేదని. కేవలం జీతాలపై మాత్రమే వారు ఆధారపడి పనిచేస్తున్నారు. వీరికి రావాల్సిన 6 నెలల పిఆర్సి బకాయిలను ప్రభుత్వం ఇంతవరకు విడుదల చేయలేదు. దానితో పాటు ఎవిడి అమౌంట్ బకాయిలను కూడా ఇవ్వలేదు. వీరికి రావాల్సిన అలవెన్సులో అన్టైడ్ శానిటెషన్ ఫండ్, కానీ యూనిఫాం అలవెన్స్ కాని, ఇంకా ఇతరాత్ర ఏ అలవెన్సును కూడా ప్రభుత్వం ఇవ్వకపోవడం సిగ్గు చేటని అన్నారు. డిసెంబర్ జనవరి ఫిబ్రవరి నెలలకు సంబంధించిన జీతాలను కూడా మంజూరు చేయకపోవటంతో వీరు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, పిల్లల చదువుల ఖర్చులు రోజువారి ఖర్చులు వారిని తీవ్ర మనోవేదనకు గురిచేస్తునందున వెంటనే వీరికి రావాల్సిన 6 నెలల పిఆర్సి బకాయిలు, ఎవిడి బకాయిలు, 3 నెలల జీతం విడుదల చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ 2వ ఎఎన్ఎం వింగ్ (ఎఐటియుసి) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో గౌరవ డిఎం %ు% హెచిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించటం జరుగుతుందని అన్నారు శనివారంలోగా జీతాలు విడుదల చేయలేని యడల విధిలేని పరిస్థితిలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రాష్ట్ర కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏ ఎన్ ఎం లు సుమలత,స్నేహలత నసీమ,విజయ,ప్రేమలత,సునిత,సుజాత,పార్వతీ తదితరులు పాల్గొన్నారు.